డాక్టర్ ఆకొండి విశ్వనాథం

'భారత' దేశమనే పేరు ఎలా వచ్చింది?

వేద కాలంలోనే వెలుగు చూసిన తెలుగు వారి భాష

ద్రావిడ భాషల పుట్టిల్లు తెలుగు నేల

శ్రీ సూక్త భావ దీపిక



శ్రీవారి గురించి

శ్రీమతి డాక్టర్ ఆకొండి అమరజ్యోతి

కార్యదర్శి, విశ్వభారతి

శ్రీమతి డాక్టర్ ఆకొండి అమరజ్యోతిర్విశ్వనాథ సతి సంగ్రహ పరిచయం



పేరు : **ఆకొండి అమరజ్యోతి,** శతాధిక గ్రంథకర్త్రి, బ్రహ్మవేత్రి

పుట్టినరోజు : 18-03-1954, విజయ - ఫాల్గుణ శుక్ల చతుర్దశి

చిరునామా : శ్రీమతి డా॥ ఆకొండి అమరజ్యోతి, M.A., కార్యదర్శి, విశ్వభారతి, అంజయ్యరోడ్, ఒంగోలు - 523 002. కాట్రేనికోన-533212, తూ.గో.జిల్లా, సెల్ : 9848621314

భర్త : డా॥ ఆకొండి విశ్వనాథం, విశ్వభారతి అధ్యక్షులు, విశ్రాంతాచార్యులు

సంతానం : శివకుమార్ M.C.A, M.A. Phil, M.A.Eng., S.B.I. Br. Manager, శ్రీమతి వేంకట కనకలక్ష్మి, M.B.A., డా॥ శ్రీకాంత్ ప్రొఫెసర్, B.Tech, M.M.S, M.Phil, Ph.D, శ్రీమతి కీర్తిప్రియ, B.Sc., పౌత్రులు శ్రీఅవ్యయ్, అనఘ

తల్లిదండ్రులు : శ్రీమతి రామలక్ష్మి, శ్రీ మంథా శ్రీధరరావు, డిస్ట్రిక్ట్ మరియు సెషన్స్‌జడ్జి (రి). విద్వత్కవి.

పుట్టిన ఊరు : కర్నూలు, మెట్టిన ఇంటి గ్రామం, ఒంగోలు, శ్రీవారి జన్మస్థలం : కాట్రేనికోన

వృత్తి ప్రవృత్తి : ఇల్లాలి బాధ్యతలు ఉచిత వైద్యసేవలు, రచనలు, పుస్తక ప్రచురణలు, శ్రీగణేశ్ హోమియో మరియు ఫ్రీ క్లినిక్, అయుర్వేద ఉచిత వైద్యసేవలు

చదువులు : M.A., తెలుగు, మహాభారత, భాగవతాది గ్రంథపఠనం, గీతాధ్యయనం, సంగీత గురువులు డా॥ఎన్.సిహెచ్. కృష్ణమాచార్యులు, శ్రీమూలా విశ్వనాథం గార్లు

రచనలు : శ్రీవారి సాహిత్యం మొదటి భాగం 1-414 రచనల పరిచయం, ద్వితీయభాగం 504-711 రచనలు పరిచయం, తృతీయ భాగం 711-1116, వెంపరాల వైభవం, తల్లిప్రేమ, శ్రీవారి మహేశ, భోగలింగేశ్వర, రామలింగేశ్వర క్రీస్తుదేవ మావుళ్ళమ్మ శతకాలకు వ్యాఖ్యలు, పెద్దలమాట, శ్రీవారు చెప్పిన నిజాలు, కవితలు, “వరండా” వంటి కథలు, రేడియో కథానిక “దసరాముచ్చట్లు” మొ॥ శతాధిక రచనల పరిచయ గ్రంథం “సాహిత్య శతకుంభం”.. తుల్యశీలలో ప్రచురితము.

బిరుదులు : స్వర్ణభారతి స్వర్ణమహిళ యునెస్కో ఇంటర్నేషనల్ గోల్డెన్ బెస్ట్‌కపుల్ అవార్డు, “కళాభారతి”, ఆంధ్రప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ అవార్డు మొ॥

సత్కారాలు : అమలాపురం, కాట్రేనికోన, అవిడి, ఒంగోలు, చీరాల, నాయునిపల్లి, కందుకూరు, హైద్రాబాద్, కరవది, కొణిజేడు, చిలమకూరు, విశాఖ, వెదుళ్ళపల్లి, నర్సారావుపేట,గుంటూరు మొ॥ శతాధికనగరాలలో సత్కారాలు.

పురస్కారాలు : పసుమర్తి ప్రతిభాపురస్కారం, సువర్ణాదర్శదంపతి పురస్కారం మొ॥నవి.

స్థాపించిన సంస్థలు: విశ్వభారతి, శ్రీవిద్యారణ్యభారతి (1982) వ్యవస్థాపక కార్యదర్శి

పురస్కారప్రదాత్రి : శ్రీవారి రచనలపై పరిశోధనలుచేసే వారికి, కళాకారులకు, లబ్ధప్రతిష్టులకు ప్రతిభాపురస్కారాలతో సత్కారాలు. శ్రీవారి రచనల పరిశోధిత గ్రంధప్రచురణలకు యధాశక్తి సహకరిస్తాము. విశ్వభారతి ద్వారా డా॥ఆకొండి విశ్వజ్యోతి ప్రతిభాపురస్కారాలు అవార్డులు అందజేయుట. www.drakondiviswajyothi.com


సమాజసేవ : శ్రీగణేశ్ ఫ్రీక్లినిక్ ద్వారా 1979 నుండి హోమియో అయుర్వేద సేవలనందిచుట, కవిసమ్మేళనాలు, శతావధానాలు, సాహిత్య సాంస్కృతికఅధ్యాత్మిక సదస్సులు నిర్వహించుట.

ప్రచురణ ప్రచారాలు : శ్రీవారు రచించిన సహస్రాధిక రచనలలోలభ్యరచనలను శ్రీవారి సాహిత్యం పేరుతో పరిచయం గావించుట శ్రీవారి రచనలను యథాశక్తి గ్రంథములుగా ప్రచురించుట

పూర్వీకులు : విద్వత్కవులైన శ్రీమంథా వేంకన్నపంతులు, శ్రీమంథా సభాపతి, దైవజ్ఞ శ్రీకర్రా సూర్యనారాయణమూర్తి కళాతపస్వి శ్రీశిష్టా కృష్ణ, ప్రాచార్య శ్రీయస్వీ జోగారావు.

లక్ష్యము : విశ్వశాంతి, విశ్వ మానవాళి అభ్యుదయమునకై అహర్నిశలు కృషిచేయుట, కవి పండితులను సత్కరించుట భారతీయ సంస్కృతిని ప్రచురణ ప్రచారాల ద్వారా అభివృద్ధిపరచుట. స్వచ్ఛ భారత మాతాకి జై, జైహింద్. స్వస్తిశ్రీః





सत्यमेव जयते సత్యమేవ జయతే

డాక్టర్ ఆకొండి విశ్వనాథ విరచితములు

Bharatadesam.. It's Significance

భారత దేశమనే పేరు ఎలా వచ్చింది?

(భారతదేశ నామౌచిత్యం)

వేదకాలంలోనే వెలుగు చూసిన తెలుగు వారి భాష!

Telugu : The Prominent living language of the Vedic time

ద్రావిడ భాష పుట్టిల్లు తెలుగు నేల !!

Telugu : The Homeland of Dravida!

శ్రీసూక్త భావదీపిక : ఆచార్యవర్యుల, పీఠాధిపతుల మంగళా శాసనములు

సహస్రాధిక గ్రంథకర్త, నవరత్నాభిషిక్త, భ్రూకళావధాన స్రష్ట

సువర్ణ గండపేండేర విభూషిత మకుటధారణ కనకాభిషిక్త,

దర్శనాచార్య **డాక్టర్ ఆకొండి విశ్వనాథం,** విశ్రాంతాచార్య

M.A.Telugu,M.A. Hindi, Ph.D. Telugu M.U.,M.A. Darsanas, M.A. Samskrit,
Ph.D.Samskrit A.U., Bhasha Praveena, Samskrit Vyakarana Kovida,
Samskrit Tarka Kovida, P.O.L. Alamkaras., P.G. Diplomas etc.,

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ప్రతిభా పురస్కార గ్రహీత,
భారత ఎక్సలెన్స్ అవార్డు, స్వర్ణపతక గ్రహీత - న్యూఢిల్లీ,
యునెస్కో ఇంటర్నేషనల్ గోల్డెన్ బెస్ట్ కపుల్ అవార్డు,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత
“భారత భారతీ సార్వభౌమ” సువర్ణసింహ కంకణ సన్మానిత
ఆంధ్రప్రదేశ స్టేట్ జేసిస్, ఓ.వై.పి. అవార్డు,
అద్దంకి సృజన సాహితీ పురస్కార గ్రహీత
తణుకు, శ్రీనన్నయ్య భట్టారక పీఠ సమ్మానిత, లిటిల్ ఛాంప్స్ అకాడమి విశ్వకళాభూషణ పురస్కార్
తిరుపతి, నాల్గవ ప్రపంచ తెలుగు మహా సభలలో పద్యకవి పురస్కార గ్రాహీత
అమలాపురం, సంస్కృత భాషా ప్రవర్ధక సమితి సన్మానిత
భక్తి టి.వి. కోటి దీపోత్సవ సమ్మానిత, ఎఱ్ఱనపీఠ సంస్థాపకులు రి.154/82, ఒంగోలు
శ్రీ హనుమదాచార్య పీఠాధిపతి, ఆ.ప్ర. ప్రభుత్వ తెలుగు భాష బ్రహ్మోత్సవ సన్మానిత-2018 మొ॥నవి
ఆకొండి పీఠం, శ్రీవిద్యారణ్యభారతి, విశ్వభారతి వ్యవస్థాపకాధ్యక్షులు :
డా॥ ఆకొండి విశ్వజ్యోతి ఫౌండేషన్ వ్యవస్థాపకాధ్యక్షులు
స్వయంభూ సాలగ్రామ శ్వేతార్క గణపతి సహిత శ్రీ చాముండేశ్వరీ
అనుగ్రహపీఠ సమ్మానిత, విద్యావిభూషణ బిరుద సమ్మానిత

భారతీయ సనాతన హిందూధర్మాచరణమే, విశ్వశాంతికి విశ్వమానవాభ్యుదయానికి శ్రీరామరక్ష... -డా॥ ఆకొండి.

శతాధిక గ్రంథ కర్త్రి **శ్రీమతి డా॥ ఆకొండి అమరజ్యోతిర్విశ్వనాథ సతి**
అంజయ్యరోడ్, ఒంగోలు-523002. ఆంధ్రప్రదేశ్, ప్రకాశం జిల్లా, భారతదేశం.
డా॥ ఆకొండి విశ్వజ్యోతి భవన్, కాట్రేనికోన-533 212, తూ.గో. జిల్లా, ఆం.ప్ర.
www.drakondiviswajyothi.com E-mail : viswa_amara@rediffmail.com

హిందూ ధర్మరక్ష.. గోసంరక్ష.. సర్వజగద్రక్ష *-డా॥ ఆకొండి విశ్వనాథం*

ప్రచురణ :విశ్వభారతి 1115 ©
Bharatadesam.. It's Significance
711. భారతదేశమనే పేరు ఎలా వచ్చింది?
Author : **Dr. Akondi Viswanadham**
Address : Anjaiah Road, Ongole-523002,
Katrenikona-533212, E.G. Dist.,A.P. Bharat
గ్రంథకర్త : చరవాణి 9848621314
సువర్ణశ్రీ ఖండం : చిన్ని పూలు
శ్రీమతి ఆకొండి అమరజ్యోతిర్విశ్వనాథ సతి
ప్రథమ ముద్రణ : విలంబ, 2018
ప్రతులు : 1000 వెల : ₹ 126/-





సువర్ణాక్షరాభిషేకం : చిన్నిపూలు : శ్రీవారు,1982లో విశ్వభారతిని స్థాపించి, 30 వసంతాలు నిత్య సాహిత్య కృషీవలులై సహస్రాధిక రచనలు చేసిన ఆశుతోషులు. వారివరివస్యను శ్లాఘించిన పీఠాధిపతులకు విద్వత్ కవిశేఖరులకు, బాల్య మిత్రులకు, పాఠకులకు, కృతజ్ఞతాంజలులు. గౌ॥ భారత రాష్ట్రపతి, ఉ పరాష్ట్రపతులకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాభ్యుదయ సారథులకు జోహార్లు. భారతదేశ పురోగమనానికి అచ్ఛేదిన్‌వైపు ఉజ్జ్వల్ వంటి ఎన్నో పథకాలు ప్రారంభించి, భారతీయుల సౌభాగ్యాభ్యుదయాన్ని దర్శించు దార్శనిక శిరోమణి మన ప్రియతమ ప్రధానమంత్రి గౌ॥ శ్రీ నరేంద్రదామోదర దాస్ మోదిజీ సంస్కరణసుమములు ఆమోదితములు. ఆమోది తాభివాదికి అభిరూపులందరూ అభివాద్యులే. పార్వతీపరమేశ్వరులకు ప్రణామములు. జైహింద్!
..శ్రీమతి ఆకొండి అమరజ్యోతిర్విశ్వనాథసతి.

आनोभद्राः क्रतवोयन्तु विश्वतः-श्रुतिः

శ్రీశ్రీశ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్యాణామ్ ఆశీర్వచన పత్రికా

..అస్మత్ ప్రియాన్తేవాసి శ్రీమదాకొండి విశ్వనాథ విషయ ఆశీః పరంపరా పూర్వక నారాయణ స్మరణ పత్రికా.. తత్ర భవతా విరచితా శ్రీసూక్త భావదీపికా తత్ర తత్ర స్థాలీపులాకన్యాయేనా లోకితా.. అనుభూతి శ్చామంద ఆనందః. ఆంధ్రభాషా పాఠకానాం సులభ బోధనాయ నూనమియం కృతి రుపయుజ్యత ఇత్యత్ర నాస్తి సందేహావకాశః...



..శ్రీశ్రీశ్రీవిద్యానృసింహ భారతీ స్వామినః, శ్రీపుష్పగిరి శంకరాచార్య పీఠః
కృతజ్ఞతాంజలిః శ్లో॥ శ్రీపుష్పగిరి పీఠేశం, చంద్రమౌళీశ సేవకమ్ ।
నృసింహ భారతీం వందే శంకరాచార్య రూపిణమ్ ॥.. డా॥ఆకొండి

అభినందనమ్... వాసిలో మిన్నయగు డా.ఆకొండి విశ్వనాథంగారి ప్రతి రచన ఓ సద్గ్రంథమే.

..శ్రీమతి ఆకొండి అమరజ్యోతిగారు స్వయంగా విదుషీమణి. వీరు, భర్తగారు రచించిన సహస్రాధిక రచనలను శ్రీవారి సాహిత్యమనుపేరుతో మూడు భాగాలుగా పరిచయం గావించారు... శ్రీ విశ్వనాథంగారు కేవలం గ్రంథకర్తలేకాదు, నిత్యము సంధ్యా వందనము, నగ్ని కార్యము కావించు కర్మ నిష్ఠులు. మీదు మిక్కిలి నాకాబాల్య మిత్రులు. విద్యా వయోజ్యేష్ఠులు..



శ్లో॥ రమ్యాకొండి కులాబ్ధి పార్వణశశీ ! జ్యోతిర్వధూహృద్వశీ,
నానాశాస్త్ర పురాణ కావ్య పఠితీ ! శ్రీ విశ్వనాథః కృతీ ।
అస్మన్మిత్ర శిరోమణిః సుమధురాన్ గ్రంథాన్ ప్రబంధాన్ వరాన్
గీర్వాణాంధ్ర గిరా సదా విరచయన్ జీయాత్ సహస్రంసమాః॥

–విద్యావిభూషణ శ్రీ గరిమెళ్ళ సోమయాజులు శర్మ, విజయవాడ.

కృతజ్ఞతాంజలిః శ్లో॥ శ్రీ పుష్పగిరి సంస్థాన పండితం గుణ మండితమ్.
శ్రీ సోమయాజి శర్మాణం, బాల్యమిత్రం స్మరామ్యహమ్..డా॥ఆకొండి

శ్రీరామసేతు రక్ష, గో సంరక్ష, భారతదేశానికి శ్రీరామరక్ష... *డా॥ ఆకొండి విశ్వనాథం*

అవసరం ఎంతో ఉంది. మన తెలుగు భాష ఎంతటి ప్రాచీనతమమైనదో చెప్పాలంటే, ఋగ్వేద కాలానికి ఉన్నంత ప్రాచీనత ఉందని చెప్పాలి. మరి కాలనిర్ణయం, మన తెలుగు భాషకు చెయ్యాలంటే, ఋగ్వేదం వెలసిన కాలాన్నే చెప్పాలి. ఋగ్వేదానికి, కాలనిర్ణయం చెయ్యడంలో విభిన్నాభిప్రాయాలున్నాయి. ఎవరెన్ని అభిప్రాయాలు చెప్పినా, కొన్ని వేల సంవత్సరాల క్రితమే, ఋగ్వేదంతోబాటే ద్రవిడ (ణ) భాష కూడా వెలుగు చూసిందని చెప్పితీరాల్సిందే! పైగా మూల తెలుగు భాష అంటే ద్రవిణ (డ) భాష పుట్టింది కూడ, మన తెలుగునేల తల్లి ఒడిలోనే! తెలుగు భాష, తెలుగు జాతి, తెలుగు సంస్కృతిని దక్షిణ భారతాన గల ద్రవిడ భాషలన్నింటికి అందజేసినది – ఆంధ్రద్రావిడ భాషయే (మూలతెలుగు)!

"అథర్వణకారికలలో ప్రాచీనాంధ్ర లక్షణవేత్తలుగా, బృహస్పతి, కణ్వుడు, హేమచంద్రుడు, పుష్పదంతుడు, రావణుడు, గౌతముడు, ధర్మరాజు పేర్కొనబడినారు". – అని ఆంధ్ర విజ్ఞాన సర్వస్వంలో ఉన్నదని, సురవరంవారి రామాయణ విశేషాలను గ్రంథంలో 258 పేజీలో ఉన్నది. (ద్రావిడ భాషలకు ముఖ్యవ్యాకర్త రావణుడు). అథపౌలస్త్య రావణః అని 4 వ కాండలోను, అనుక్తం సర్వశాస్త్రంతు రావణీయేవిలోకయేత్ – అని 8 వ కాండలోను, కలదు. ద్రావిడుడైన రావణుడు – ఆంధ్రుడే! ద్రావిణుడు – రావణుడైనాడేమో? రావణుడు – వేదానికి ఘన చెప్పినవాడు, అతడే తొలి "ఘనపాఠి"! యాదవులలో కూడ అంధకులున్నారని పురాణ వచనం, ఋగ్వేద ద్రష్టలలో ముఖ్యుడైన భరద్వాజునిచే, గోదావరీనదీతీరమగు స్వర్గసుఖకారియైన ప్రదేశము వృక్షౌషధీయుక్తముగా రామునికి ప్రీతి చేకూర్చునట్లవతరింప చేయబడినదని వాల్మీకము. "గోదావరీ నదీ ... భరద్వాజేన మునినాత్రృతి యార్దేవతారితాః–" ...ఆర్షేయ ద్రవిణ రహస్యమిందున్నది. గోదావరి తీరంలో నున్న భరద్వాజ మహర్షి తొలివేదంలోని మంత్రాన్ని అచట దర్శించి, ద్రావిణుడైనాడని యూహింపవచ్చును. శ్రుతి, స్మృతి, పురాణాది సకల విద్యలకు నెలవు, భాషా శాస్త్రజ్ఞుల కొలువు – అయి, ఋగ్వేదకాలం నుండి విశ్వభాషలందు వెలుగొందు ద్రావిడ భాష పుట్టిల్లు "తెలుగునేల"!

మంగళము మోదికిని, మంగళము చంద్రునకు, మంగళము నాంధ్రికి రసశ్రీ
మంగళము నాథునకు, మంగళము పుత్రులకు, మంగళము జ్యోతికి మణిశ్రీ
మంగళము పౌత్రులకు, మంగళము లక్ష్మికిని, మంగళము కీర్తికి రుచిశ్రీ
మంగళము తెల్గునకు, మంగళము భారతికి, మాన్యులకు మంగళ మహాశ్రీ.

శ్లో॥ ఆకొండి విశ్వనాథాయ, బ్రహ్మణ్యాయ మహాత్మనే।
నారాయణ తనూజాయ, జ్యోతిర్నాథాయ మంగళమ్॥

ఇతి శ్రీమదాత్రేయార్చనానస శ్యావాశ్వ త్ర్యార్షేయ ప్రవరాన్విత ఆత్రేయ గోత్ర, ఆశ్వలాయన సూత్ర పవిత్ర, ఆకొండి వేంకటశాస్త్రి ప్రపౌత్ర, శంకరశాస్త్రి పౌత్ర, దుద్దు బ్రహ్మయ్యశాస్త్రి దౌహిత్ర, సావిత్రీ సూర్యనారాయణ మూర్తి పుత్ర, అమరజ్యోతిః కళత్ర, విద్వత్కవి మిత్ర, విశ్వనాథ నామధేయ విరచిత **"భారతదేశ నామౌచిత్యమ్"** సుసంపన్నమ్! **హరిః ఓం తత్సత్ స్వస్తి!! శ్రీఃశ్రీఃశ్రీఃశ్రీఃశ్రీః.**

పరస్పర సంబంధాన్ని సన్నిహితత్వాన్ని వివరంగా చెప్పినవారిలో రాబర్ట్‌కాల్డ్వెల్ ముఖ్యుడు, ద్రావిడ – పదం సంస్కృత శబ్దమని కాల్డ్వెల్, ఛటర్జీ, గంటిజోగి సోమయాజి వంటి వారు భావించారు.

ద్రావిడపదంలోంచే తమిళ – పదం వచ్చిందని కొందరంటే, తమిల్ అనే దేశ్యపదమే "ద్రావిడ" గా సంస్కృతీకరింపబడిందని, తమిళ్–అంటే తీయనిది, అందమైనదని తమిళభాషావేత్తలు పలికారు. మన భద్రిరాజు కృష్ణమూర్తిగారు, రష్యాలోని జ్వవేది ('ద్వివేది' – కావచ్చునేమో?) ఆంద్రొనోన్, వంటి వారెందరో ద్రావిడ భాష మీద అధికారంతో ద్రావిడ భాషావైమర్శిక బ్రహ్మలుగా గుర్తింపబడినారు. ఇంకా ఎందరో! బ్రాహుయి, కురుఖ్, పసాయి అవెస్తా శీనా, ఇలమైట్, మున్నగు ఎన్నో భాషల – మూలతెలుగు (ద్రావిడ) భాషాజన్యములే, మూల తెలుగు (ద్రావిడ) భాషాపదాల నెన్నింటినో సంస్కృతీకరించుకొని సంస్కృతభాష పరిపుష్టి చెందింది. అలాగే ప్రాకృతాలు, తెలుగు పదాలనెన్నింటినో స్వీకరించింది. ఇలా అనేక దేశాల ప్రజలు మన తెలుగు భాషను సంస్కృతిని, కలిగి ఉన్నారంటే, ఆంధ్రద్రావిడులే, ఆర్యులుగా వేదకాలంలో వ్యవహరించి, ఉత్తరభారతానికి వలస వెళ్లి, కొంత కాలం స్థిరపడిన తర్వాత, వారిలో కొందరాయా ప్రాంతాలకు వెళ్లి, మన సంస్కృతిని, భాషను, జాతిని వృద్ధిపొందించి ఉంటారని ఊహింపవచ్చును. నేడు ప్రవాసాంధ్రులు కోట్లసంఖ్యలో ఉన్నారు. ఇలా అందరూ నేడాదరించే ఈ "ద్రవిడ" పదాన్ని, భాషాపరంగాను, జాతిపరంగాను దేశ్యపరంగాను కూడా చాలా మంది వాడారు. ఆక్స్‌ఫర్డ్ వాసియగు మాక్సిముల్లరు, "గో తీర్ధనివాసినా" – అని చెప్పడంలో (OX=గో, Ford = తీర్ధ = రేవు) వేద సన్నిధిలో ఉన్నట్లుగా భావించుకొని, ఋగ్వేదభాష్యం వ్రాశాడు. గోతీర్ధ శబ్ద ప్రయోగంచే ఆర్షేయంబగు ద్రవిణార్ధం గోచరిస్తోంది. "గోద" దర్శనమిస్తోంది. ద్రావిడం గుర్తొస్తోంది! మూల తెలుగు (ద్రావిడ) భాష మురుస్తోంది!

మహాసంకల్పంలో "ద్రావిడ" పదం వినబడుతోంది. మనుధర్మశాస్త్రంలో (ద్రవిడ) కుమారిలభట్టు తంత్రవార్తికంలో (ద్రావిడ), దండి దశకుమార చరిత్రలో (ద్రమిళ), దేశపరంగా వాడినట్లుంది.

బాణుని కాదంబరిలో "ద్రవిడ ధార్మికస్య" – అని జాతిపరంగాను, బుద్ధుని జీవిత చరిత్ర తెలిపే లలిత విస్తర గ్రంథంలో దక్షిణ లిపి (ద్రావిడలిపి) భాషాపరంగాను కనబడుతోంది. భరతుడు, తన నాట్యశాస్త్రంలో పాత్రోచిత భాష మాట్లాడేవారిలో ద్రమిళుల్ని చెప్పాడు (17 అధ్యా46 శ్లో). తెలుగు కవులు చాలా మంది, ద్రావిడ శబ్దాన్ని అన్నివిధాల ప్రయోగించారు. జాతీయగీతం వ్రాసిన రవీంద్రనాధ్ ఠాగూర్, – పంచ ద్రావిడులుగా చెప్పబడువారలు నివసించు 5 దేశాలకు బదులుగా "ద్రావిడ" ఉత్కళవంగా ... అంటూ – ద్రావిడ పదంతోనే దాక్షిణాత్యుల్ని సుత్తించటంలో – వారి ఋషి దృష్టి స్పష్టమౌతోంది. ఇలా ఋగ్వేదకాలంలో మూల తెలుగు (ద్రావిడ) భాషావేత్తలను, జాతిని ద్రవిణులుగా వెలువరించిన నాటి నుండి, నేటివరకు, ఆంధ్ర ద్రావిడులు తమ నాగరికతను, సంస్కృతిని, ఆరాధనా విధానాలను – ఆర్యకులై ఎందరికో అందించి, దేశ విదేశాలలో మన ఆర్ష సంస్కృతిని, అందలమెక్కించి ఆరాధించారు. నేటి తరానికి నాటి సంస్కృతిని, నాటి మూలతెలుగు భాషా సాహిత్యాలను పునరుద్ధరింపవలసిన

कृतज्ञताञ्जलिः

- सहस्राधिक ग्रन्थकर्ता, 'दर्शनाचार्य' डा. **आकोंडि विश्वनाथः**, विश्रान्ताचार्य

श्रीमत पदवाक्य प्रमाण पारावार पारीणेत्यादि अनन्त विरुद विराजमानेभ्यो अनन्त श्री विभूषित **जगद्गुरुभ्यः** श्री पुष्पगिरि शंकराचार्येभ्यः सहस्राधिक साञ्जलि प्रणामान् समर्पयामि । एते महानुभावाः मद्विरचिताम् श्रीसूक्त व्याख्याम् साकल्यं परिशील्य मां आशीर्वचनेभ्यः अनुगृहीतवन्तः।

श्लो ॥ श्री पुष्पगिरि पीठस्थम्, चन्द्रमौलीश सन्निधिम् ।
साक्षात् श्री शंकराचार्यम्, नमाम्युद्दण्ड भारतीम् ॥

तथैव मदीय बाल्यमित्रवर्याः पुष्पगिरि महासंस्थान विद्वत् कवयः ब्रह्मश्री गरिमेळ्ल सोमयाजि शर्माणः मदीयान् श्रीसूक्त व्याख्यां प्रतिपंक्ति प्रत्यक्षरम् च अनुशील्य यथोचितम् पीठिकाम् व्यरचयन् । अयं दृष्ट्वा प्रमुदित स्वान्ताः । मदीय महेश शतक कृतिपतिभ्यो मित्रवरेण्येभ्यः अपि कृतज्ञता निवेदनानि समर्पयामि॥

श्लो ॥ श्री पुष्पगिरि संस्थान विद्वत् कवि विभूषणम् ।
श्री सोमयाजि शर्माणम् मन्मित्र मभिवादये ॥

परमेश्वर मुखात् निःश्वास रूपेण आविर्भूताः वेदाः धर्मप्रतिष्ठा हेतवः देवभाषायामेव विराजयन्त इति संस्कृत भाषा प्रशस्ततमेत्यत्र न विशयलेशः। आदि कविः वाल्मीकिः ततो व्यासः ततः शुक शौनकादयः कालिदास भवभूति प्रभृतयोपि संस्कृत भाषायां ग्रन्थान् विरचय्य महतीं प्रतिष्ठां आपुः - इति संस्कृत भाषायाः प्रथमस्थानं अवगम्यते।

निखिलमपि विज्ञानं खगोल भूगोलादिकं रुद्राक्ष वैभवम सर्वमपि व्यास भगवता अष्टादश पुराणेषु सम्यक् निरूपितम् । आसेतु शीताचलपर्यन्तं खण्डान्तरेषु च प्रथमाना श्रीमत् भगवद्गीता भगवतो मुखपद्मात् विनिसृता संस्कृत भाषामय्येवेति तस्याः औन्नत्यं नातीय वर्णनीयम् । मोक्षमूल महाशयः विदेशीयः विरूध्धभाषीयश्च पाश्चात्यः चतुर्णाम् वेदानां भाष्यम् सम्यक् विमृश्य महत्वं दृष्ट्वा आंग्लभाषायां पर्यवर्तयत् । गोथे प्रभृतयः कालिदासीय अभिज्ञान शाकुन्तलस्य महत्वं बहुमुखेन व्याकरोत्, ननर्त च । - इत्यादीनि संस्कृत भाषायाः महत्वस्य निदर्शनानि । अतः .. श्रीसूक्त व्याख्यायाः संस्कृत भाषया पीठिकाम् दत्तलभ्यः बाल सखिभ्यः श्रीमान् गोडवर्ति श्रीनिवास सुन्दरराजन् स्वामिभ्यः, जस्टिस् बुलुसु शिवशंकर राव् महोदयेभ्यः कृतज्ञताभिनन्दनानि निवेदयामि । श्रीवारि साहित्य ग्रन्थ रचइत्री श्रीमति आकोंडि अमरज्योति सती अभिनन्दनीया ।

श्लो ॥ भारतीय सनातन धर्मोध्धारक सद्गुरुम् ।
श्री जि. एस्. सुन्दर राजन् !, बाल्यमित्रं स्मराम्यहम् ॥

श्लो ॥ बुलुसु सत्कुले जातः, शिव् शंकरिति कीर्तिमान् ।
वाग्मी धीरो गुणी श्लाघ्यः, नित्यं विजयते तराम् ॥

श्लो ॥ मैत्रेई, जानकी, भैमी, सावित्री, भारती, सती ।
अमरज्योतिराकोंडि, नन्दनीया निरन्तरम् ॥

श्लो ॥ सावित्री जननी साध्वी, पिता नारायणस्सुधी ।
अमरज्योति मे जाया, आकोंडि विश्वनाथोऽहम् ॥

अयम् ग्रन्थः संस्कृतान्ध्र साहित्य जिज्ञासूनामत्यन्तमुपकारको भूयादिति आशास्महे । इतिशम् ॥

लोकाः समस्ताः सुखिनो भवन्तु । वन्दे भारत मातरम् । स्वस्तिश्रीः। इति, विद्वत्कविजन विधेयः

- आकोंडि अमरज्योतिर्विश्वनाथः

డాక్టర్ ఆకొండి విశ్వనాథం సంగ్రహ పరిచయము



పేరు : ఆకొండి విశ్వనాథం, పుట్టిన ఊరు : కాట్రేనికోన (కోనసీమ), ఆత్రేయస గోత్ర శ్రౌతి
పుట్టినరోజు రి.: 15.4.1947 సర్వజిత్ ఆషాడ బ.విదియ, పెళ్ళిరోజు : 17.2.1979.
చిరునామా : డా. ఆకొండి విశ్వనాథం, అంజయ్యరోడ్, ఒంగోలు-523002.
కాట్రేనికోన-533212, తూ.గో.జిల్లా, మొబైల్ : 9848621314
భార్య : శ్రీమతి డా.అమరజ్యోతి, M.A.,18.3.1954,విశ్వభారతి కార్యదర్శి
సంతానం : శివకుమార్ M.C.A, M.A. Phil, M.A.Eng., S.B.I. Br. Manager, శ్రీమతి వేంకట కనకలక్ష్మి, M.B.A., డా॥ శ్రీకాంత్ ప్రొఫెసర్, B.Tech, M.M.S, M.Phil, Ph.D, శ్రీమతి కీర్తిప్రియ, B.Sc., పౌత్రులు శ్రీఅవ్యయ్, అనఘ
తల్లిదండ్రులు : శ్రీమతి సావిత్రి, శ్రీసూర్యనారాయణమూర్తి, తాతపాదులు : దుడ్డు, చర్ల, చెళ్ళపిళ్ళ, మధునాపంతుల
ఉద్యోగస్థలాలు : ఒంగోలు, విశాఖపట్నం, అమలాపురం, తాటిపాక, మానేపల్లి, వానపల్లి
ఉద్యోగం : ఒంగోలు, C.S.R. శర్మకళాశాలలో సుమారు 30 సంవత్సరాలు ఆంధ్రాచార్యునిగా విద్యాబోధ
చదువులు : M.A, తెలుగు, M.A., సంస్కృతం, M.A., హిందీ, M.A., దర్శనములు, భాషా ప్రవీణ, సంస్కృత వ్యాకరణ కోవిద, సంస్కృత తర్క కోవిద., P.O.L., అలంకారాలు, P.G. డిప్లమోలు మొ॥నవి
Ph.D తెలుగు, మైసూరు విశ్వవిద్యాలయం, Ph.D., సంస్కృతం, ఆంధ్రవిశ్వవిద్యాలయం
రచనలు : సంస్కృతాంధ్రాంగ్ల హిందీ కన్నడ భాషలలో సహస్రాధిక రచనలు. 1116 రచనల పైచిలుకు
ప్రచురణలు : సుమారు 200 గ్రంథాలకు పైగా. శ్రీ బృందావన మాహాత్మ్యం, అమృతవర్షిణి, శ్రీగురుదత్త చరిత్ర, 12 శతకాలు, శ్రీనాథ విజయరూపకం, శతాధికంగా కథలు, కథానికలు, నవలలు, వ్యాసాలు.
గురువులు : సర్వశ్రీ బులుసు అప్పన్నశాస్త్రి, వెంపరాల, కొల్లూరి, రాణి, కొంపెల్ల, శ్రీపాద, పేరి, రేమెళ్ళ మొ॥వారు
బిరుదులు : భారత ఎక్స్‌లెన్స్ అవార్డు మరియు గోల్డ్‌మెడల్ - న్యూఢిల్లీ, సాహిత్య సమ్రాట్ - 1999 కళాభారతి (1986), సత్కవిసార్వభౌమ (1999), ప్రతిభాశీలి (2003) విశ్వంజీగారిచే విద్యావాచస్పతి (1998). ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచ్చిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు (1998), యునెస్కో ఇంటర్నేషనల్ గోల్డెన్ బెస్ట్ కపుల్ అవార్డు (1998), విద్వత్కవిశేఖర (1986), దర్శనాచార్య (1981) O.Y.P., Award Winner, A.P.State Jaycees in 1983 లలితపదవిన్యాస చక్రవర్తి (2007), కవిత్రయ జయంతి నెల్లూరులో తిక్కన అవార్డు (1-9-2013), శ్రీ అవ్వా సాహితీ అవార్డు (2014) సర్ సి.వి.కామర్స్ ఆర్ట్స్ అకాడమీ "భారతభారతీ సార్వభౌమ" బిరుద ప్రదానం, సువర్ణ సింహ కంకణ సన్మానం (2015), భక్తి టి.వి. కోటి దీపోత్సవ పురస్కారం (2015), మొ॥నవి.
సత్కారాలు : ఐఏయస్, ఐపీయస్ అధికారులచే మకుటధారణ కనకాభిషేకాలు 1.1.1999, సువర్ణ గండపెండేర సత్కారాలు (2005), సింహకంకణ నవరత్నాభిషేకాలు, బెనారస్, బెంగుళూరు, ఢిల్లీ, ముంబై, మద్రాసు,మైసూర్ హైదరాబాద్ అమలాపురం, విశాఖ, విజయవాడ,ఒంగోలు, నెల్లూరు,గుంటూరు, ఏలూరు, రాజమండ్రి మొ॥ శతాధికమహానగరాలలో సత్కారాలు, ఆం.ప్ర. ప్రభుత్వ తెలుగు భాషా బ్రహ్మోత్సవ సన్మానిత-12-8-2018.
పురస్కారాలు : శ్రీనన్నయ భట్టారక పీఠ సన్మానిత 2006, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ప్రతిభాపురస్కారం 11.9.2007, పసుమర్తి ప్రతిభా పురస్కారం 2007 "మనం" ప్రతిభా పురస్కారం 2008, అద్దంకి సృజన సాహితీపురస్కారం 2009, సాహితీ మిత్రమండలి పురస్కారం 2010, మధుర సాహిత్య భారతి పురస్కారం 2011, తిరుపతి, నాల్గవ ప్రపంచ తెలుగు మహాసభలలో ప్రధానవేదికపై పద్యకవి పురస్కారం 2012, హైదరాబాద్ రవీంద్రభారతిలో "నది" ప్రబంధ పురస్కారం 6.3.2013, 'నది' చే ప్రథమ బహుమతి పొందిన ముత్యాల శాల వచన కావ్య పురస్కారం, 2014, హైదరాబాద్ సర్ సి.వి.రామన్ ఆర్ట్స్ అకాడమీ పురస్కారం 2015, మైకేబుల్ ఉగాది పురస్కారం 2016, శ్రీకృష్ణ సేవాసంస్థాన్.. విద్యావిభూషణ, విశ్వ కళాభూషణ పురస్కారాలు(2017, 18)
స్థాపించిన సంస్థలు: ఒంగోలులో ఎఱ్ఱన పీఠము 154/82, విశ్వభారతి & శ్రీ విద్యారణ్యభారతి (రి.నెం.141/86) -1982.
డాక్టర్ ఆకొండి విశ్వజ్యోతి ఫౌండేషన్, www.drakondiviswajyothi.com E-mail : akondisrikanth876@gmail.com
భ్రూకళావధానస్రష్ట: ప్రపంచ భాషలన్నింటిలోను చేయు ఏకైక భ్రూకళావధాన సృష్టికర్త, శతాధిక భ్రూకళావధానాలు.
పీఠాధిపతి : శ్రీహనుమదాచార్య పీఠాధిపతి - చంద్రపాడు. ఉగాది 1985 న పట్టాభిషేకం, ఆకొండి పీఠం-2018.
సమాజసేవ : NSS ప్రోగ్రాం ఆఫీసరుగాను, AIDS ప్రోగ్రామ్ ఆఫీసర్‌గాను చేసిన వైద్యాద్యనేక సేవలు.
లక్ష్యము : విశ్వశాంతి, విశ్వకళ్యాణమే ధ్యేయంగా, మానవాభ్యుదయ సాధనకై భారతీయసంస్కృతీసంప్రదాయాలను సనాతన శ్రుతి ధర్మాలను ఆచరణ ప్రచురణ ప్రచారమ్ములు గావించుట. సత్యమేవజయతే! జైహింద్!

పిలుచుకొని, కొందరు ఉత్తరాదిజేరి ఆర్యసంతతిని వృద్ధిపరచి ప్రపంచవ్యాప్తముగా, మన ఆర్షసంస్కృతిని విస్తరిల్లజేసిరి. ఈ ఘనత తెలుగువారిదే!

పంచద్రావిడులు :- వీరు వింధ్యకు దక్షిణ దేశమందు నివసించు ద్రావిడులు,

శ్లో॥ కర్ణాటాశ్చైవ తైలంగా గుర్జరా రాష్ట్రవాసినః!
ఆంధ్రాశ్చద్రావిడాః పంచ వింధ్య దక్షిణవాసినః!! - ధర్మప్రదీపం

ఈ స్కాంద వచనాన్ని బట్టి - 5గురు ద్రావిడులు - ఆర్యు"లును అగుచుండిరని - శ్రీమద్రామాయణ/తత్వకథన లో వారణాసి వారన్నారు. ద్రావిడులలో ఆర్యసోమయాజుల వారున్నారు. ఏలనంటే వింధ్యకు ఉత్తర దేశానగలవారిలో "ఆర్య" జాతి చెప్పబడలేదు. పైగా వారు పంచగౌడులని తెలుపబడెను.

శ్లో॥ సారస్వతాః కాన్యకుబ్జా గౌడ మైథిలకో ఉత్కలాః!
పంచగౌడా ఇతిఖ్యాతా వింధ్య స్యోత్తరవాసినః॥ - స్కాందవచనం

ఆఖ్యాహి దేశ సామాన్యాత్ - అని మీమాంసా సూత్రానుసారం, ద్రావిడ శబ్దం. ద్రవిడదేశవాసులను చెప్పునుకదా!

మూలతెలుగు (ద్రవిడ) భాష మాట్లాడినవారు మూల ద్రావిడులైరి. వీరు, కాలక్రమేణ, మూల తెలుగు (ద్రావిడ) భాష నుండి కొన్ని మార్పులచేర్పులతో విడివడి, స్వభాషాభిమానులై, వివిధ ప్రాంతాలలో వసించటం ప్రారంభించారు, వారి భాషలను బట్టి, ఆయాప్రాంతాలకు ఆయాపేర్లు కలిగాయి. అయినా మూల తెలుగు (ద్రావిడ) సంస్కృతియే, అంతటా నిలిచింది, మూల తెలుగు (ద్రావిణ), వారే, తుర్వశులు మొ॥గా కల జాతులకును, పంచగౌడులకు భిన్నులమని తెలియుటకై, ఆంధ్రలోని జన్మస్థలం పై ప్రేమతోనో, భాషను సంస్కృతిని మరువజాలకపోవుటచేతనో ఆంధ్రలో తాము అరకులగుటచే - ఆర్యకులమని / ఆర్యులమని చెప్పుకొనియుండవచ్చును.

The Monier Williams Sanskrit Dictionery lists for the Sanksrit word Dravida a meaning of collective name for 5 peoples Viz. the Andhras, Karnatakas, Gurjaras, Tailangas and Maharastras వీరే పంచద్రావిడులుగా దక్షిణాన పిలువబడుతున్నారు. వీరందరి భాషలకు మూలము, మూల తెలుగు (ద్రావిడ) భాషయే అని చెప్పవచ్చును. పైగా, ఆంధ్ర ద్రావిడులలో మరలా ఆరామ, పుత్తూరు, పేరూరు, తుమ్మలూరు, దివిలి ద్రావిడులున్నారు. వీరే కాక మూలతెలుగు (ద్రావిడ) భాషకు చెందిన తుళు, కొడగు, తుద, కోట, కు, గోండు, ఒరాయన్ రాజమహల్ అను భాషలు మాట్లాడువారు కూడ ఉన్నారు. ద్రావిడ పదం, ద్రవిల / ద్రవిడ / ద్రమిళ / దమిల / తమిల / దమిళ / ద్రావిళ / ద్రామిడ తమిల్ / ద్రావిల / ద్రావిడ / ద్రామిళ / ద్రమిల / ద్రామిల / దమెల / దమెడ - మున్నగు రూపాల్లో అక్కడక్కడ పలుకుతున్నా మొత్తం మీద, ద్రావిడ / ద్రవిడ - పదములే వ్యాప్తిలో ఉన్నాయి. ఉత్తర భారతదేశంలో "ద్రబిడ" అని పల్కుతుంటారు. (వ/బ లకు అభేదం కదా) దక్షిణాదిని కూడ పూర్వం ద్రబిడులని అనేవారేమో? ద్రబ్‌లోంచే డబ్బు వచ్చిందేమో, ద్రవ్యమే డబ్బు కదా! వేద భాషలో మాత్రం 'ద్రవిణ' మని "ద్రావిణ" మని ఉన్నట్లు పూర్వోక్తము! ద్రావిడ భాషల

దవ – చిచ్చు... సూ.ని.4–207, ప్రధానమైన దగుటచే ఇది ద్రవ్యమైన + ఇల (నేల) = ద్రవిల – దేశంగా ఖ్యాతిగాంచి – తొలుత వెలసిన మానవులగు స్త్రీ పురుషుల సరసత్వానికి ఆలవాలమైందని కూడా ద్రవ శబ్దం వలన సూచితమౌతోంది. (ద్రవ – స్త్రీ పురుషుల పరిహాసం సూ.ని. 4–383) వారు నాడాలాపించిన రాగం "ద్రవిడి" రాగంగా నేటికీ నిలచింది. ఆర్షేయమగు ద్రవిణమే వేదము. వేదానికి ద్రవిడ పాఠం ఉంది. దీనికి బ్రహ్మమని పేరు / "శబ్ద బ్రహ్మ" అని పేరు. బృహణాత్ – బ్రహ్మ (కృత్స్న వేదరాశికి పేరు), వేదమునకు, బ్రహ్మ కర్మసాధనయగు యజమానుని శరీరానికి కూడ బ్రహ్మ శబ్దితమని ఋగ్వేదము.

"యత్తే పవిత్ర మర్చి షగ్న్యేవితతమంతరాః బ్రహ్మ తేనపునీహినః – ఋగ్వే 9–67–2.

వైదిక కర్మలచే పునీతమైన ఈ శరీరం కూడ బ్రహ్మమగుచున్నది. " దేవోదేవాలయః ప్రోక్తః జీవో దేవః సనాతనః" అను ఆర్యోక్తిచే, శ్రుతియు, శ్రుతివిహిత కర్మలనాచరించిన శరీరము బ్రహ్మ–మని కీర్తించినది. బ్రహ్మకు సంబంధించినది కనుక వేదం – బ్రహ్మకోశమైంది (సా.భా.)

బ్రహ్మతత్త్వ ప్రతిపాదన లక్ష్యంగా గలది యగు శ్రుతి–తనను 'బ్రహ్మ' మని తెలిపినది. అట్టి లక్ష్యం లేని లౌకిక వాఙ్మయమును – అ బ్రహ్మ" – అని చెప్పింది అపౌరుషేయమైన వేదము బ్రహ్మ! ప్రజాపతి – బ్రహ్మ!. ఓంతత్సత్ బ్రహ్మ! "ఓం సత్యం జ్ఞానం అనన్తం బ్రహ్మ" – అని కృష్ణయుజుర్వేద మంత్రం, పౌరుషేయ గ్రంథాలు –. "అ బ్రహ్మ".

దీన్ని బట్టి, వైదిక కర్మానుష్ఠాన పరులు కానివారందరూ అ బ్రహ్మలని, తెలియుచున్నది. మొత్తానికి వేదంలో బ్రహ్మ – "అబ్రహ్మ" శబ్దాలు వినబడ్డాయి. వేదమే బ్రహ్మ! వేదాధ్యాయి కూడ బ్రహ్మయే!

యచ్చ బ్రహ్మ యచ్చాఽబ్రహ్మ! అంతర్బ్రహ్మన్ ప్రతిష్ఠితం – తై.బ్రా.3–12–8–2.

"బ్రహ్మ వేద :–

అబ్రహ్మ పౌరుషేయ గ్రంధాః, అంతర్బ్రహ్మన్ వేదమధ్యే. ప్రతిష్ఠితం కర్మజ్ఞానంచ" – సాయన భాష్యం. అబ్రహ్మయే, ఇబ్రహ్మమని పలుకుట సహజమే. వారలే అబ్రహామ్/, ఇబ్రహమ్‌లైనట్లు తెలిపి యుందురేమే! బ్రహ్మ, అ బ్రహ్మ, ఇబ్బ్రహ్మ (ఈ బ్రహ్మ) – లు తెలుగు భాషామ తల్లి కన్నబిడ్డలే! యక్షులు, నాగులు, సవరులు మొ॥వారితో కూడిన బహుళజాతి సమాజమే తెలుగువారిది. భాగవతంలో ప్రతినాయకుడైన కంసుని తండ్రి ద్రామిళుడే! ధరుని కుమారుడు – ద్రవిణుడు, బలికుమారుడు – ఆంధ్రుడు వైవస్వతుడు, వృషలుడు – ఇంకా ఎందరో మహనీయులాంధ్ర ద్రావిడులే! భాషను బట్టియే జాతి! – జాతి ఉన్న ప్రాంతమే ఆ జాతి ప్రదేశంగా చెప్పబడుతుంది. తెలుగు భాషను బట్టియే – తెలుగు జాతియని, తెలుగుజాతి విస్తరించిన ప్రాంతమే తెలుగునేలగా కీర్తి చెందింది. వీరే ఆంధ్రులు (ఆంధ్రాః బహవః) ద్రవ్+ఇల=ద్రవిల / దవ్ + ఇల = దవిల / ద్రవిడ / ద్రవిణ శబ్దాల వలన, అందలి ఇల / ఇడ శబ్దాల వలన నాటి మూల తెలుగు (Proto Telugu) భాష ఋగ్వేదకాలంనుండే ఉన్నదని, ద్రవిణారాధకులే ద్రవిణులని, ద్రావిణులని తర్వాత ద్రవిడులు / ద్రావిడులని కీర్తిపొంది, ద్రవిణోద్భవమైన ఆంధాపదము నుండి వెడలి పంచద్రావిడులుగా రూపుదిద్దుకొన్నవారే ఆర్యులుగా



అవతారిక

సువర్ణ శ్రీఖండం

"సువర్ణ భారతి"శ్రీమతి డాక్టర్ ఆకొండి అమరజ్యోతిర్విశ్వనాథసతి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పురస్కారగ్రహీత్రి, శతాధిక గ్రంథకర్త్రి, యునెస్కో ఇంటర్నేషనల్ గోల్డెన్ బెస్ట్‌కపుల్ అవార్డి, "సువర్ణ మహిళ" నవరత్నాభిషిక్త, విశ్వభారతి కార్యదర్శి, కాత్రేనికోన-533 212.

చరవాణి : 9848621314, దూరవాణి : 08592-236515

www.drakondiviswajyothi.com E-mail : akondisrikanth876@gmail.com

శ్రీవారు, భారతీయ సనాతన హిందూ ధర్మాచరణమే, విశ్వమానవా భ్యుదయానికి శ్రీరామరక్షయని తలచి, శ్రుతి సంస్కృతిని విశ్వజ్యోతియైన అంర్జాతీయ పవిత్ర గ్రంధమగు భగవద్గీత హృదయాన్ని శ్రీమద్రామాయణము నందలి ధర్మాలను మానవాళికందించాలని, మానవాభ్యుదయం కోరి, శ్రీసిద్ధివినాయకుని స్మరించి నమస్కరించి 1982లో "విశ్వభారతి" సంస్థస్థాపించి, విశ్వజ్యోతిని వెలిగించి ప్రచురణ ప్రచారములు చేపట్టి ముప్పది వసంతాలలో సహస్రాధికరచనలు చేయుటయేకాక, శ్రీవారు భారతావనిలో పలుచోట్ల పర్యటించి, వేవేల ప్రసంగాలు చేసారు. ఇంకా యధాశక్తిగ "విశ్వభాషలందు వెలుగు తెలుగు" – అని, తెలుగు జాతి సంస్కృతిని ప్రచారం చేయుట ఆమోదితం. విశ్వమానవాభ్యుదయానికి భక్తి ప్రపత్తులకు నిలయాలు, మన దేవాలయాలు, ఇవి, ఇహపరాల ముక్త్యాభరణాలు, జీవన్ముక్తికి సోపానాలు.

భారతీయ సంస్కృతీ వైభవానికి, ప్రాచీన శిల్పకళాసౌందర్యానికి ప్రతీకలుగా నిలచిన దేవాలయాల సందర్శనం – మానవాళి ఆరోగ్యానికి అభ్యుదయానికి చక్కని నిదర్శనం. భారతదేశంలోగల హైందవ దేవాలయాలు, మన జాతీయ సమైక్యతకు ప్రతీకలు. వీటి సంరక్షయే మనకు శ్రీరామరక్ష! అందుకే, కావేరీ నదిలో అన్నగారు పడవేసిన విగ్రహాల కోసం, "ఎందుదాగినావో..." అంటూ త్యాగరాజు కీర్తిస్తే నదిలోంచి పైకివచ్చి విగ్రహాలు కనబడితే, "రారా మా యింటిదాక..." అని పిలిస్తే అవి ఇంటికి తనతో నడచివచ్చాయి. అంతే, "నడచివచ్చితివా..." అనికీర్తించి, ఆరగింపవే...అంటూ పాలు త్రాగించాడు. ఆ విగ్రహాలే రామదాసు చెఱను విడిపించాయి. శ్రీరామకృష్ణునకు, కాళీమాత విగ్రహంలో జగన్మాత దర్శనమిచ్చింది. శ్రీకృష్ణవిగ్రహం, కనకదాసువైపు తిరిగి చూసింది. శ్రీవారు, అన్నమయ్య పిలిస్తే, అభయమిచ్చారు. ఆదిశంకరులు, ఏడుకొండలపై బాలాత్రిపురసుందరీ విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తే నేటికీ బాలాజీగా పిలువబడుతూ, కాశులు రాశులై పోయిస్తూన్న 'బాల' లీల, ముక్తిహేల!

కోనసీమ యందలి ర్యాలిలో జగన్మోహినీ కేశవస్వామి విగ్రహం పాదాలనుండి, గంగ ప్రవహిస్తూనే ఉంటుంది. సంతరావూరు రామలింగేశ్వరాలయంలోని గంట, ఒక్కసారికొడితేచాలు, 108 ఓంకారాలు వరుసగా సృష్టంగా వినబడతాయి. మరి పానకాలస్వామి మహిమ జగద్విదితమే! ఇలాంటి దైవమహిమలెన్నో ఈ విగ్రహాల అనుగ్రహం వలన పొందుట సహృదయభక్తులకు తెలిసినవే! విగ్రహాలను చూసి మనమెన్నో నేర్చుకోవాలి. ఉదాహరణకు, శేషశాయినిచూస్తే, సిరి పాదసేవచేస్తూ ఉంటుంది. అంటే, సిరిచే సేవచేయుంచుకొనేవారు. శ్రీహరిలా గౌరవింపబడతారనేది పరమార్థం. అలాకాక సిరికి దాసులైనారా, మీ పని హరీ–అంటే "హరాకిరి". ఏడుపడగలు, ఏడుకొండలు. ఆసాంత యోగవిద్యారహస్యానికి సంకేతాలు. ఇదే ఆమూలాగ్ర రహస్యం. రస, రక్త, మాంస, మేధ, మజ్జ, అస్థి, శుక్రాలతో కూడిన సప్తధాతు నిర్మిత శరీరం కబలింపబడేది – అనే రహస్యం తత్త్వదర్శినులకు తెలుసు. అందుకే దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలి. దేహమున్నప్పుడే దేహిని తెలిసికోవాలన్నదే పరమార్థం. ఇలా ఎన్నెన్నో రహస్యాలను వెల్లడించే దేవాలయాలు భారతీయ సంస్కృతికి పట్టుగొమ్మలు. కొన్ని విగ్రహాలు స్వయంభువులు. కొన్ని దేవతలు ప్రతిష్ఠించినవి. మరికొన్ని మహనీయులు ప్రతిష్ఠించారు.

ఇలాంటివి, ఈ భారతావనిలో కోట్లసంఖ్యలో ఉండేవి. అందుకు, రాజమండ్రిలోని కోటిలింగాలరేవు సాక్ష్యం. చాలా విగ్రహాలు, ఆతతాయినుల కబంధ హస్తాల్లోపడి కాలగర్భంలో కలసిపోగా, నేటికి భారతదేశములో ముప్పైలక్షలకుపైగా విగ్రహాలున్నాయి. వీటినైనా మనం జాగ్రత్తగా కాపాడుకొంటే ముందు తరాలవారు సుఖశాంతులతో జీవింపగలుగుతారు. శ్రీ సిద్ధివినాయకుడే సృష్టికి మూలాధారం! ఆ పరమాత్మ, ఈ సువిశాల విశ్వంలోని పలుప్రాంతాల్లో విగ్రహరూపంలో పూజలందుకొంటున్నాడు. కొన్నిచోట్ల స్వయంభువుగా వెలసి మహిమలు చూపుట మనకు తెలిసినదే! అయినవిల్లి, కాణిపాకం వంటి పుణ్యక్షేత్రాలలో స్వామివెలిసారు. పంచభూతాలు, సూర్యచంద్రులు, యజ్ఞం చేసినపురుషుడు, వెరసి అష్టమూర్తి, ఆయనే శ్రీ సిద్ధివినాయకస్వామి ఆ అష్టమూర్తి తత్త్వామృతాన్ని అష్ట సువర్ణకలశాలలో నిండి గ్రంథంగా శ్రీవారందించి నందించారు. ఇది తెలిస్తే పఠిత తరిస్తాడు, రచయిత మురుస్తాడు.

అంగవైకల్యం కల్గిన ముగ్గురు మిత్రులు, కొంతస్థలం, తీసికొని పంటలు పండించుకొంటూ జీవిస్తున్నారు. ఒకరు మూగ, మరొకరు గ్రుడ్డి, ఒకరు చెవిటి, వీరి తోటలచెంత, ఓ దిగుడుబావి ఉంది. ఏతం తొక్కి నీరు తోడి పోసేవారు. కొంతకాలానికి అందలి నీరు నిండుకొంది. వారిలో మూగవాడు, లోనికి దిగి పారతో తవ్వుతోంటే వాడిచేతికి రక్తం తగిలింది. దాంతో వాడికి మాట వచ్చేసింది. ఇది విన్న గ్రుడ్డివాడు ఆ రక్తం తాకటంతో చూపు వచ్చింది. అలాగే రక్తం తాకినంతనే చెవుడు పోయింది. ముగ్గురు అంగవైకల్యం లేనివారు కావటంతో, ఆ ఊరిజనం, బావిలోదిగి, తవ్వటం ప్రారంభించారు. వారికి వినాయక విగ్రహం దర్శనమిచ్చింది. భక్తులు తండోపతండాలుగా వచ్చి ఆ బావి నందలి వినాయకునికి అచటనే టెంకాయలు కొట్టారు. ఆ కొబ్బరినీరు, అంటే పాకం, ఓ ఎకరం స్థలం పారింది. ఎకరం అంటే కాణి, పాకం పారిన స్థలాన్నే "కాణిపాకం" అన్నారు. అచట స్వయంభువుగా వెలసిన వరసిద్ధి వినాయకస్వామి మహిమలనంతములని, అలాగే, ఎన్నెన్నో దేవాలయాలలోని దైవాలమహిమలు శ్రవణానందంగా విన్న శ్రీవారు, అయినవిల్లి వినాయకస్వామిని మనమునందు తలచి, ఆంధ్రప్రదేశ్ పురాతన దేవాలయాలు, వాటి ఉనికి విశిష్టతల గురించి ఓ గ్రంథాన్నే రచించారు. అది 2009లో గొల్లపూడి వీరాస్వామి సన్–రాజమహేంద్రవరం వారు ముద్రించారు. అయినవిల్లి శ్రీ సిద్ధి వినాయకస్వామి వైభవాన్ని ఆ దేవస్థానం ఇ.ఓ. గారి కోరికపై శ్రీ వారు రచిస్తే, ఆ దేవస్థానం వారే ముద్రణగావించుట, వినాయకుని లీల! స్వామివారి దివ్యానుగ్రహంతో, నిత్య సాహిత్య కృషీవలులైన శ్రీవారు రచించిన సంస్కృతాంధ్ర ఆంగ్లహిందీ కన్నడ భాషలలోని రచనలు కొన్ని ప్రకృతి వైపరీత్యాల వలన కాలగర్భంలో కలిసిపోగా మిగిలిన రచనలను, "శ్రీవారిసాహిత్యం" అనుపేర, ప్రథమభాగంలో 1–414 రచనలవరకు పరిచయం చేసాను. ద్వితీయ భాగంలో 711 రచనలవరకు, తృతీయ భాగంలో 711–1116 రచనలలో కొన్నింటికి సంక్షిప్తంగా పరిచయం చేయగలుగుట గణపతి దివ్యానుగ్రహమే! శ్రీవారి సహస్రాధిక రచనలలో ఏదేని ఒక రచనపైగాని, కొన్ని రచనలపైగాని పరిశోధనలు చేసినవారికి, సద్విమర్శక వ్యాసాలు వ్రాసినవారికి ప్రతి యేటా ప్రతిభా పురస్కారాలు అందజేస్తుంటాము. రచయితలెప్పుడైననూ తమ వ్యాసములు పంపవచ్చును. రచయితలను, లబ్ధప్రతిష్ఠులైన విద్వత్కవీశ్వరులను సత్కరిస్తుంటాము.

చంద్రచంద్రికల్లాంటి మేం, మా డా॥ ఆకొండి విశ్వజ్యోతి ఫౌండేషన్ ద్వారా విశ్వభారతి సంస్థద్వారా ప్రతిభాపురస్కారాలతో ఆధ్యాత్మిక, సంగీత సాహిత్య, సాంస్కృతిక, ఆరోగ్య ధార్మికాద్యనేక కార్యక్రమాలు చేస్తూ, విశ్వశ్రేయస్సునకై అహర్నిశలు కృషిచేస్తున్నాం! శ్రీవారి సాహిత్యం ఓ సువర్ణశతకుంభం. దీన్నందజేసిన శ్రీవారి గురించి, రేఖా మాత్రంగ తెలియజేయుట నా అదృష్టం.

శ్రీవారు, ఆత్రేయసగోత్రశ్రౌతి, వీరు గురుకుల క్లిష్టులు. శ్రీవారు సచ్ఛీలతకు ప్రతీక, భారతీయ సంస్కృతీపరిరక్షణకు పతాక!! వీరిపూర్వీకులు సర్వశ్రీ చర్లబ్రహ్మయ్యశాస్త్రి, చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి, దుద్దు, చిలకమర్తి, మధునాపంతుల, ఓలేటి, వేదుల మొ॥ విద్వత్కవిశేఖరులు. శ్రీవారు చిఱుత కూకటినాడే

"ఋషీణాం పుత్రో అభిశస్తిసా అయమ్ – తై.బ్రా. 2-1-15-1 అరణిమధనంచే పుట్టిన అగ్ని ఋషిపుత్రుడై – "సహసస్పుత్ర", అయినాడు.

ద్రవిడ : (అగ్ని) కార్యమగ్నులైన ఆ నాటి వారందరినీ (ద్రావిణులు) ద్రావిడులన్నారు.

ద్రవిణో దాద్ద్రవిణసస్తురస్య

ద్రవిణో దాస్పనరస్యప్రియంసత్,

ద్రవిణోదావీర నతీమిషంనో ... ద్రవిణోదారాసతే దీర్ఘమాయుః– శ్రుతిః

కృష్ణమృగం సంచరించే భూములే యజ్ఞభూములని మనువు పలికాడు. దక్షిణ భారతంలో – కృష్ణమృగ సంచారం ఉన్నట్లు అదేయజ్ఞార్హమైన ప్రదేశమనిరి.

"కృష్ణ సారస్తు చరతి మృగోయత్ర స్వభావతః సజ్ఞేయో యజ్ఞియో దేశః ... మను 2-23

కనుక, దక్షిణభారతంలో గల పంచద్రావిడులు నాడు యజ్ఞాలుచేసినవారని తెలుస్తోంది. మనువు, తన గ్రంథంలో – "ద్రవిడ" (మను 10-44) అనే పదాన్ని దేశంగా కూడా వాడాడు. తద్వారా ద్రవిడ జాతి కూడ పలుకరించాడు. వీరిలో కొందరే సంస్కారవంతులుగాను, మరికొందరు కానట్లుకూడా చెప్పుటచే, ఆర్య–అనార్య జాతుల్ని విడదీసినట్లు తెలుస్తోంది. వైదిక సంస్కృతిని కాపాడేవారు ఆర్యులని వేరే చెప్పనవసరం లేదు. ఆనాటి ఆంధ్ర ద్రావిడులే – ఆర్యులు. "గోద"యే ద్రవిణుల జన్మస్థలియని, వేదాలు వెలసిన భూమిలో అందు ప్రవహించే నది గోదావరిగాను (గోదావారి / గోదావరి). గోదావరీ తీరమందలి నేటి గోవూరు నందు తొలి వేదమంత్రాలు కొన్ని వెలసి యుండవచ్చునని భావిస్తున్నాను. ఇంకా సప్తగోదావరి ప్రాంతాలు. దాక్షారం, పిఠాపురం కోనసీమాదులున్నాయి. అరకలు కట్టి, దున్ని పంటలు పండించిన ఆంధాపథ నివాసులే ద్రవిణులు వైదిక భాషలో పలికితే, వారినే సంస్కృతంలో "ఆర్య" కులని చెప్పినట్లు తెలుస్తోంది. ద్రావిడులే, ఆర్యులనిపిలచుకొని, ఉత్తర భారతాన కొంతకాలం స్థిరపడి, మన తెలుగు సంస్కృతి (భారతీయ) ని యావత్ ప్రపంచంలోను వ్యాపింపజేసింది మూల తెలుగులే, వీటి మూలద్రావిడ సంస్కృతి నాగపూజలు, ప్రకృతిలోని చెట్లు పుట్టలు, నింగి, నేల కొండలు, వాగులు అన్నీ పూజించే సంస్కృతి ! అగ్నిని ఆరాధించేవారు. నాటి దేవతారాధకులు, పూజలు, వ్రతాలు నోములు అన్ని నేటికీ ప్రపంచంలో పలుచోట్ల ఉన్నాయి. నీటి నగరనిర్మాణము, నావికులు, ఎగుమతి, దిగుమతులు వ్యాపారాలు, పలుచోట్ల నేటికీ ఉన్నాయి. వ్యాపారాలతో బాటే, మన భాషాసంస్కృతులు వ్యాపించాయి. గోదాప్రాంతమే తొలి నాగరిక మానవుడు నివసించిన పుణ్యభూమి. తొలిపలుకులు విని, వినిపించిన వేదభూమి కూడా గోదా ప్రాంతమే. అందుకే అది సరసవతిగా ప్రఖ్యాతిగాంచి, "వారి" పేరున "గోదా" ప్రక్కన జేరి నాటి నుండి గోదావారి అయినది. అదే క్రమేపి 'గోదావరి' గా ప్రఖ్యాతి గాంచింది. వేదకాలం నుండి గోదావరి స్మరింపబడుటయే ఇందులకు సాక్ష్యం! "బ్రహ్మ" పదం వినబడింది ఆంధ్రుల అమ్మతల్లి ఒడిలోనే ! మన తెలుగు నేలపైనే "బ్రహ్మగుడి" నేటికీ బ్రహ్మసంవేద్య తీర్ధంగా విరాజిల్లుతోంది. ఇచ్చటనే "అ బ్రహ్మ" – శబ్దం కూడా వినబడింది. ఇచట వేదాలు వల్లించిన వారే వేదుల, ద్వివేదుల, చతుర్వేదుల, వారలు! యాగాలు చేసిన సోమయాజుల వారున్నారు. ఇవన్నీ సాక్ష్యాలే!

విరాజిల్లే అంధాపధమే సృష్టికి మూలమని తెలుస్తోంది. మంచి అన్నాన్ని వృద్ధిపొందించే స్థలంగాను, సారవంతమైన భూమి కలది అందొక పచ్చని పైరు కలది అనే భావంతోనే ద్రవ్ + ఇల – ద్రవిలపదం (ద్రవిడ/ద్రవిణ) వాడుకలో ఉండి ఉంటుంది. మూల ద్రావిడ రూపం ఇల్ + ఆజ్; ఇలమ్ భాషలో హూలావి – పచ్చని పైరు భూమి – అని అర్థం ఉంది.

దేవతలు – అమృతాంధసులు (అమృతాంధసులె యోగ్యులనుపమాంగి – శ్రీనాధుని నైషధం 2–49.

పంచద్రావిడులలోను, ప్రధమంగా దేవతలను తృప్తిపరచుటకై హవిర్దాతలైనవారు అంధకులేనని, వారే ఆంధ్రులైన ద్రావిణులని, ఋగ్వేదం వలననే స్పష్టమౌతోంది.

అమృతాంధసులవాసమే " కోనసీమ", అంటే స్వర్గం కన్న ఏ మాత్రం తక్కువకాని ప్రదేశము, గోదావరి ప్రాంతమే, తొలిమానవుని జన్మస్థలి, తొలి పలుకు వెలువడిన వేదభూమి. ఈ విషయాలన్నీ, ద్రవిణ – శబ్దం ద్వారా వెలుగులోకి వస్తున్నాయి. ఈ శబ్దం కూడా భాష, జాతి, సంస్కృతిపరంగా వాడబడిందే. ద్రావిడ పదం లౌకిక భాషల్లో కూడ జాతి, భాషా సంస్కృతులపరంగా వాడబడింది.

ద్రవిణ – పదం ఋగ్వేదంలోని ఆశీర్వచన మంత్రంలో ప్రకాశిస్తోంది:–

రాయో బుధ్నస్సంగ మనో వసూనాం యజ్ఞస్య కేతుర్మన్మ సాధనోమే, అమృతత్వం రక్షమాణా నవీనం దేవా అగ్నిం ధారయన్ ద్రవిణోదాం, నూచపురాచ వదనం రయీణాం జాతస్యచ జాయమానస్య చక్షాం సతశ్చ గోపాం భవతశ్చ భూరేర్దేవా అగ్నిధారయన్ ద్రవిణోదాం॥
– ఋగ్వేదాశీః– యాజుష స్మార్తమంత్ర పాఠం – 2 వ భాగం.

హవిస్సునకు ద్రవిణమని పేరు. ద్రవిణదాతయగు దేవతకు ద్రవిణోదా–అని, హవిర్దాతలగుటచే ఋత్విజులకు ద్రవిణోదసులని వారి వలన పుట్టిన అగ్నికి ' ద్రావిణోదాః' అని పేరు. దీన్ని నిరుక్తం వివరించింది. యధో, ఏతత్ అగ్నిం–ద్రావిణోద సమాహేతి. ఋత్విజోత్ర ద్రవిణోదస ఉచ్యన్తే, హవిషోదాతారస్తే చైనం జనయన్తి ఋషిణాంపుత్ర అధిరాజ ఏష : ఇత్యపి నిగమోభవతి – నిరుక్తం 8–2.

ఋత్విజులకు అగ్ని–పుత్ర స్థానీయుడు, కనుక ద్రవిణులనగా అగ్న్యారాధకులని, అగ్న్యారాధనలు చేస్తే ఋత్విజులుగాను, వారి వంశస్థులు – వారంతా ద్రావిణులని శ్రుతి ప్రతిపాదిస్తోంది. అర్షేయం ద్రవిణం కనుక వేదవిద్యను గ్రహించినవారు ద్రవిణులని, ఋగ్వేదకాలానికి ప్రసిద్ధి చెందిన ద్రావిడులు చాలా మంది ఉండియుండిరని, తర్వాత కాలంలో దక్షిణాపధమంతా వారు వ్యాపించి మూల తెలుగు (ద్రవిడ) భాష నుండి కొన్ని మార్పులు ప్రాంతీయంగా రావటంతో వారు, వారి మారిన భాషలను బట్టి తమిళులు, కన్నడులు, మలయాళీలు, మున్నగు రీతిన పిలువబడిరి. వేదవిదులే ఋషులని, (ఋత్విజులని) వారిచే మధింపబడి అగ్నివ్యక్తం చేయబడుటచే అగ్ని – ఋషి (మంత్రం) పుత్రుడని తైత్తిరీయ సంహిత 1–3, 7–2, వివరిస్తోంది.

"ఋషీణాం మంత్రాణాం ఋత్విజాంవా పుత్రం, తైరుత్పాది తత్వాత్.

వేదవిద్యాభాస్కరులైన తండ్రిగారి చెంత, కొంత వేదాధ్యయనం చేసారు. మోడేకుఱ్ఱు సంస్కృతకళాశాలలో జేరి, భాషా ప్రవీణులైనారు. సంస్కృత తర్కకోవిద, సంస్కృత వ్యాకరణకోవిదలలోను, అలంకారములలో పి.ఓ.ఎల్. పట్టాలు స్వీకరించారు. కులపతి చతుస్తన్త్రి బ్రహ్మశ్రీ కొల్లూరి సోమశేఖరశాస్త్రిగారి చెంత తర్కశాస్త్రాదులనధ్యయనం చేసారు. సర్వశ్రీ బులుసు అప్పన్న శాస్త్రిగారి చెంత, కొంత ప్రస్థానత్రయాన్ని, పేరి సూర్యనారాయణశాస్త్రిగారి చెంత షోడశదర్శనాలను, లంక వేంకటరామశాస్త్రి సోమయాజులు గారి చెంత ధర్మశాస్త్ర రహస్యాలను, రాణి నరసింహశాస్త్రి గారిచెంత కావ్యనాటకాద్యలంకారములను, కొంపెల్ల సుబ్బరాయశాస్త్రిగారి చెంత సిద్ధాంత కౌముదిని, రేమెళ్ళ సూర్యప్రకాశ శాస్త్రిగారి చెంత పూర్వోత్తరమీమాంసా శాస్త్రరహస్యములను, శ్రీపాదలక్ష్మీనారాయణ శాస్త్రిగారిచెంత అహోబల పండితీయాన్ని, శ్రీవారు అంతేవాసియై అధ్యయనం చేసారు. బ్రహ్మశ్రీ వేదమూర్తులైన వెంపరాల సూర్యనారాయణశాస్త్రి దేశికోత్తముల సన్నిధిలో సంస్కృతాంధ్రసాహిత్యాలను నేర్చుకొన్నారు. ఇంకా సర్వశ్రీ డా॥దివాకర్ల, జటావల్లభుల, కేశిరాజు, విశ్వనాథ, తోపెల్ల, అప్పల్ల, కాకర్ల, మునగాల, బాదాల, వేదుల, ఎక్కిరాల, వక్కలంక, శిష్ట్లా, మంత్రవాది, మంథా, చిలుకూరి, షడంగి, యస్వీ వంటి దేశికోత్తములను సేవించి విజ్ఞానసముపార్జనచేసిన శ్రీవారిజన్మస్థలం, కోనసీమయందలి పంచక్షేత్రమైన కాట్రేనికోన. ప్రతి శిశువునకు ప్రథమ గురువుతల్లి, శ్రీవారికి అమ్మఒడియే బడియై ఒక గుడిగ మంచినడవడినేర్పింది. ఆ తల్లి, భారతీయసంస్కృతిని ఉగ్గుపాలతో రంగరించి పోసినది. దాంతో, శ్రీవారికి, చిననాటినుండే పవిత్రప్రేమ, సేవాభావం, ధర్మనిరతి, దాతృత్వం, నేతృత్వం, కర్తృత్వం సత్యం, శాంతి, దాంతి, ప్రేమ, అహింస, సమత మమతలన్నీ, అలవడుటతో అనఘులై వేవేలమంది విద్యార్థినీ విద్యార్థుల్ని తీర్చి దిద్దారు. సరస్వతీ సేవకుడనంటూ, చిననాటినుండే, చిత్రకళ, సంగీతసాహిత్యాదులందు చొరవచూపి రాణించారు. శ్రీవారు తొమ్మిదవ ఏటనే పోతన, శ్రీనాధులపై పద్యాలు చెప్పారు. వీరికి శ్రీనాథుని సీసమంటే ప్రాణం. చిన్ననాడే మానవాభ్యుదయాన్ని కోరి విశ్వమానవాళికి భగవానుడు ప్రసాదించిన పరమ పవిత్ర గ్రంథమగు విశ్వజ్యోతియౌ భగవద్గీతను కంఠపాఠంచేసి, గీతావధానం చేసారు. ద్రౌపది, శ్రీరాముడు, శ్రీనాధుడు వంటి పాత్రలను పోషించి, శభాష్ అనిపించుకొన్నారు, బాలనట కిరీటిగా కీర్తినార్జించారు. స్కౌట్‌లీడర్‌గా, బెస్ట్‌వాలంటేర్‌గా కమలనాధులను సేవించి ప్రచారకులై సేవలనందించారు, శ్రీ కోనసీమ భానోజి రామర్స్ కాలేజీలో చేరి రాత్రిళ్ళు చదివి పట్టభద్రులై, ఆంధ్రా యూనివర్సిటీలో జేరి, తెలుగు హిందీ సంస్కృతం దర్శనాలలో నాలుగు ఎమ్.ఏ. లు పూర్తిచేసి, సంస్కృతంలో పి.హెచ్.డి పట్టాను స్వీకరించారు. మైసూరు విశ్వవిద్యాలయంలో తెలుగులో పరిశోధన చేసి పి.హెచ్.డి పట్టాన్ని స్వీకరించారు. ఆంధ్రా యూనివర్సిటీలోనే రాత్రి పూట జర్మనీ భాష నేర్చుకొన్నారు. మరికొన్ని డిప్లమోలు పొందారు. టైపు లోయర్, హయ్యర్‌లలో కూడా కృతార్థులై దశాధికంగా డిగ్రీలు డిప్లమాలు పొందిరి.

శ్రీవారు 1964 నుండి, రాత్రింబవళ్ళు చదువు నేర్చుకొంటూనే, పాఠాలు చెప్పటం ప్రారంభించారు. విశాఖలోని ఓ కాలేజికి వైస్‌ప్రిన్సిపాల్‌గా, మరి కొంతకాలం ప్రిన్సిపాల్‌గా పనిచేసి మంచిపేరు సంపాదించారు. ఒంగోలు శర్మకళాశాలలో ఉపన్యాసకులుగజేరి, సహ ఆచార్యులై సుమారు ముప్పది వసంతాలు పాఠాలు బోధించారు. తర్వాత ఆచార్యులుగ ఎమ్.ఏ. విద్యార్థులకు తెలుగు బోధించారు. గ్రాడ్యుయేట్, పోస్టుగ్రాడ్యుయేట్ విద్యార్థులకు గీర్వాణాంధ్రభాషాచార్యులుగ సేవల నందించారు. పరిశోధకులను తీర్చిదిద్దుతున్నారు.

డా॥ దివాకర్ల వేంకటావధానిగారిచే దర్శనాచార్యునిగ బిరుదాంచితులై, దర్శన రహస్యాలను, సహస్రాధిక ఆధ్యాత్మిక సభలలో ప్రసంగించారు. శ్రీవారి చెంత, యువతతోపాటు వయోవృద్ధులెందరో విద్యలనభ్యసించారు. అన్ని రంగాలలోను ఉన్నతోన్నతాధికారాలలో వీరి శిష్య ప్రశిష్యులుండుట

ముదావహం. ఆయుర్వేదాన్నధ్యయనం చేసిన వీరు డాక్టర్‌గా ఎన్నో వైద్యసేవలనందించారు. W.H.O వారు, వీరిని ఆఫీసర్‌గా నియమించి వైద్యసేవలు పొందారు. సాంస్కృతిక కార్యక్రమాలనెన్నింటినో నిర్వహించి, విద్యార్థినీ విద్యార్థులను ప్రోత్సహించారు. మేమిద్దరం, శ్రీ గణేశ్‌ఫ్రీక్లినిక్ ద్వారా సుమారు ముప్పైవసంతాలు, సమాజానికి ఉచిత సేవలనందించుట, ఆ గణపతి దివ్యానుగ్రహమే, ఫ్రీమెడికల్‌క్యాంప్స్ నిర్వహించాము.

మతులు మంచివైన మతములన్నీ మంచివే... అని మతసామరస్యంకోసం ప్రసంగాలుచేసాం. మంచినే మతాలన్నీ బోధిస్తున్నాయి. ఇవన్నీ ఘట్టకుటీ ప్రభాతన్యాయంలా ఆర్షమతాన్ని అనుసరిస్తేనే ముక్తి కరతలామలకం – అని, సత్యమేదైవమని, ఆధ్యాత్మిక విద్యావికాసమే సమాజవికాసమని, భక్తికలిగన నాడేశాంతి సమైక్యతలు వెల్లివిరుస్తాయని శ్రీవారి ప్రవచనం. శ్రీవారి, గుప్తదానాలు అనంతం కాశీక్షేత్రాన్ని నేటికి పదహారుసార్లు దర్శించిన శ్రీవారు, వెళ్ళిన ప్రతీసారి అచటి పండాలకు బీదసాదలకు అన్నదానాదులు, వస్త్రదానాదులు చేసివస్తుంటారు. అలాగే త్రివేణీ సంగమ తీర్థంలోని సాధుశ్రేణికి మధురపదార్థాలు పంచిపెట్టి, వస్త్రాదులు ఇచ్చేవారు. అలాగే కాలేజీ ఉత్సవాలకు ఇచ్చారు. శర్మ కళాశాలలో టీచర్స్ అసోసియేషన్ హాలు నిర్మాణానికి వేల రూపాయలు విరాళమిచ్చినవదాన్యులు శ్రీవారు. వారి సద్గురువులను స్వధనంతో ఘనంగా సత్కరించారు. శ్రీశుడిచ్చిన సంపత్తికి నేను ధర్మకర్తను మాత్రమే నంటారు. దేహమే మనదికాదు, రాదు – అనే సత్యాన్ని, ధర్మాన్ని ఆచరిస్తూ తెలిపే శ్రీవారు, నిజాలను నిర్భయంగా చెప్తారు. వారు తెలిపే సత్యాలను శ్రద్ధగా ఆలకించి, ఆచరించేవారే ధన్యులంటాను. శ్రీవారు, ఆచార్య ఎక్కిరాల భరద్వాజవారికోరికమేరకు, వారిగ్రంథాలనావిష్కరించారు. ఇంకా స్ఫూర్తిశ్రీ, స్వయంపాకుల శర్మగారి వంటి విజ్ఞుల గ్రంథాలనావిష్కరించి, అభినందించారు. కొన్ని నూతన భవనాల ప్రారంభోత్సవాలు శ్రీవారి చేతుల మీదుగా జరుగుటయేగాక, ఒంగోలు నడిబొడ్డున, శ్రీవారు 1982లో ఎఱ్ఱనపీఠాన్ని స్థాపించారు. దానిని రిజిష్ట్రేషన్ చేయించి, వ్యవస్థాపక కార్యదర్శిగా కొంతకాలం సాహిత్య సేవలనందించారు. లలిత కళలను ప్రోత్సహించారు. ప్ర.ర.సం. సభ్యులుగా ఎనలేని సేవలనందిచారు. కోనసీమ వేదపండితుల దివ్యాశీస్సులతో, తండ్రిగారి సన్నిధిలో చంద్రపాడు శ్రీ హనుమదాచార్య పీఠాధిపతిగ 1985లో ఉగాదినాడు పట్టాభిషిక్తులైనారు. ప్రపంచ భాషలన్నింటిలోను చేయు వినూత్నమైన భ్రూకళావధానాన్ని సృష్టించి, పలుచోట్ల ప్రదర్శించి ప్రశంసలనందుకొన్నారు. అవధాన విద్య ప్రదర్శించి డా॥బెజవాడ గోపాలరెడ్డిగారిచే నెల్లూరుపురమందిరంలో భ్రూకళావధానస్రష్టగా సత్కారాలు పొందారు. ఒంగోలు నందు కంచికామాక్షీ విగ్రహ ప్రతిష్ఠార్థం, ముంబైవెళ్ళి సంస్కృతాంధ్రాలలో ప్రసంగించి, కంచికామకోటి పీఠాధిపతులచే మంగళాశీస్సులనంది, శ్రీచక్రం తెచ్చారు. ఆకాశవాణి, ప్రసార భారతులలో ప్రసంగించి, సత్కారాలనందు కొన్నారు. ఆచార్య నాగార్జున, ఆంధ్ర, మద్రాసు శ్రీపొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాలలో కొందరు పరిశోధకులు, వీరి గ్రంథాలపై పరిశోధనలుచేసి M.Phil, Ph.D పట్టాలను పొందారు. శ్రీవారి సాహిత్య, ఆధ్యాత్మిక సేవలకు గుర్తింపుగా, శ్రీవారిని ఎన్నోసంస్థలు, సత్కరించి సంతసించాయి. ఎందరో పీఠాధిపతులు ఆశీఃపూర్వక సన్మానముల నందించారు. 1–1–1999లో, హైకోర్టు జస్టిస్ శ్రీ దాళ్వ సుబ్రహ్మణ్యంగారు, శ్రీ కె.ఆర్.యం. కిషోర్‌కుమార్ I.P.S., ఆనాటి కలెక్టర్ మొ॥ అధికారులెందరో శ్రీవారికి కనకాభిషేకం చేసారు. శ్రీ దువ్వూరి సుబ్బారావు, శ్రీ అబ్దుల్‌ఖయ్యూంఖాన్ I.P.S., డా॥ జయప్రకాష్‌నారాయణ్ I.A.S., శ్రీ జె. సత్యనారాయణ I.A.S., శ్రీ బి.యల్.మీనా I.P.S., శ్రీ జె.సి. శర్మ I.A.S శ్రీమతి బి. ఉదయలక్ష్మి,I.A.S., శ్రీ బి.వి. రమణకుమార్ I.P.S., శ్రీ జి. సూర్యప్రకాశరావు, I.P.S., జడ్జి శ్రీ మంథా శ్రీధరరావు, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డా॥ బులుసు శివశంకరరావు, డా॥ రావిపాటి ప్రసాదరావు, అధికార భాషా సంఘ అధ్యక్షులుగా సేవలనందించిన శాసనసభ ఉప సభాపతియగు శ్రీ మండలి బుద్ధ ప్రసాద్,

మూల ద్రావిడ (తెలుగు) భాషలో అంధక – అంటే అరణి మధనం చేసి, స్థాలీపాకంచే హోమంచేసేవారు. అంధకులు వసించేది ఆంధ్ర! ఆంధ్రుల భాష మూల తెలుగు. అదే ఆంధ్ర భాష! ఈ భాష మాట్లేడేవారే ఆంధ్రులు, తెలుగువారు, వీరు వసించే ప్రాంతాన్నే (–'. ఆంధ్రకాః కృష్ణా గోదావర్యోర్మధ్యేవిద్యమానోదేశః" ఆర్యోక్తి) నేడు ఆంధ్ర ప్రదేశ్ అంటున్నారు! నిజానికి ఇంకా చాలా ప్రాంతం ఉండి ఉండవచ్చు!!

గోద/గోదావరి :–

నేటి తెలివాహ ప్రాంతమే, నాటి తొలివేదం వెలసిన ప్రదేశం అనడానికి కారణాలు ఏమిటి! అని ప్రశ్నరావచ్చు. ఆర్షేయ గ్రంథాలు నేటి దేశంలో గల ప్రాంతాలలో వెలసినవని పూర్వోక్తము. తెలివాహక ప్రాంతానికి గోదావరీ ప్రాంతం అంటాం. గో–అంటే వేదవాక్కులు. గో, భూమి వేదవిదితో వేదితా ... గోపథబ్రాహ్మణం.

గో–భూమి–వేదైర్విదితః ... నారాయణ విరచిత దీపికావ్యాఖ్య.

గో–భూమి–వేద వాక్కులకు – గోవులని పేరు. వేదాలు వెలసిన

గో–ఊరు=గోవూరు–నేటి కొవ్వూరుగనున్నది అని ఊహ!

"ఛందాంసివై గోస్థానః" – శ్రుతి. గోస్థానమైనది గోదావరి ప్రాంతమే కావచ్చును. గోవులను (వేదములను) ప్రసాదించినది – గోద / = గోదావరి అని సూ.ని. 2–734, గోద = గోదావరి, (వేదాలు వెలసిన ప్రదేశం) "గౌతమి" యని పేరు కూడ కలదు. గోదావరి సమీపంలోనే గోఊరు > –గో–పదాలు ప్రసాదించిన పుణ్యస్థలి ఉన్నది. ఇచ్చట మొదట కొన్ని శ్రుతులు వినబడియుండవచ్చును. నేటికీ, గోఊరు–కొవ్వూరు (గోష్పదక్షేత్రంగా) పిలువబడుచున్నది. తర్వాత గోదావరి పరీవాహక ప్రాంతంలో యజ్ఞయాగాదులు జరుగుచున్నవి. పూర్వం, దక్షప్రజాపతి – ఆ ప్రాంతంలోనే యజ్ఞము చేసినట్లు పురాణాలు చెప్పుటయేకాదు, భీమేశ్వరాలయము కల్గిన ద్రాక్షారామం నేటికీ కొలువై యున్నది. గోదావరి నదికి దక్షిణతీరంలో మైత్రాణీయ శాఖనధ్యయనం చేసిన వాళ్ళు ఒకప్పుడుండేవారని – ఆర్షవిజ్ఞాన సర్వస్వంలో 201 పుటలో ఉన్నది. అయితే వేదాలు – అందలి మంత్రాలు ఒకేకాలంలో ఒకే చోట ఒకరి వలననే వెలుగులోనికి రాలేదు. అయా ప్రాంతాల్లో, అయాకాలాల్లో వందలాది మంది ఋషులకు మంత్రాలు దర్శనమిచ్చాయి. వారు మంత్రద్రష్టలై, కృత్స్నవేదరాశిని వెలుగులోకి తీసికొని వచ్చారు. ఇలా వేదాలు వెలుగు చూడటంతో ప్రప్రథమంగా వెలుగులోకి వచ్చిన ప్రదేశమే గోదావరీపరీవాహప్రాంతం. మరొక్క విషయమేమంటే, మానవ సృష్టి కూడ మొదట జరిగింది, ఈ ప్రాంతంలోనే! ఎందుకంటే, ఆనాడు అంటే – సుమారు 197 కోట్ల సంవత్సరాల క్రితం, మానవసృష్టి జరగడానికి అనువైన ప్రాంతం, ఈ దక్షిణ భారత దేశంలోని ఈ పరీవాహక ప్రాంతమే! చాల మంది శాస్త్రజ్ఞులు భారతదేశమే మానవ సృష్టికి, నాడు అనువైనదని నిర్ధారణ చేశారు.

అన్నంవలననే ప్రాణి సృష్ఠి జరిగిందని శ్రుతిరహస్యం.

"అన్నాత్ పురుషః"– అన్నాని భూతాని జాయన్తే'. ఇత్యాదిశ్రుతులను విశ్లేషిస్తే ఓషధులతో

దక్షిణభారతాన ద్రవిడులుగానే ఉండి, కాలక్రమేణ పంచ ద్రావిడులుగా పిలువబడినట్లు, మూలద్రవిడులే, ఉత్తర భారతదేశానికి వెళ్ళి సరస్వతీ నదీ తీరాలలో స్థిరపడినట్లు, వారే ద్రావిడ సంస్కృతి యేదైతేకలదో ఆ ఆర్ష సంస్కృతిని (ఆర్షేయం ద్రవిణం-శ్రుతి) విశ్వవ్యాప్తం చేసినట్లు, పరిశోధనల వలన వెలుగులోకి వస్తోంది. ఋగ్వేదకాలంలో చెప్పబడిన ద్రవిణులే ద్రావిడులని, వారే ఆంధ్రులని చెప్పటం ఎలా ? పంచద్రావిడులున్నారు కదా! ఇంకెవరైనా కావచ్చునడానికి వీల్లేదు. ఎందువలనంటే పురాణాలు, నేటి ప్రాంతాలు కూడా పరిశీలించి నిర్ణయిస్తే ఆంధ్రులే మూల తెలుగు (ద్రావిడ) భాషకు పునాది వేసినారని తెలుస్తుంది. ఋగ్వేదమండలి ఐతరేయ బ్రాహ్మణంలోని-

.... ఆంధ్రాః పుణ్డ్రాః శబరాః పుళిందా మూతిబాఇత్యుద న్యాబహవోభవన్తి, వైశ్వామిత్ర దస్యూనాం భూయిష్ఠాః - ఐ.బ్రా. సంచిక 7, 3అ-18 ఖండిక.- అను మంత్రాలను బట్టి, ఆంధ్రులు శబరులు పుళిందాది జాతులు కూడా చెప్పబడినవి. వారిలో కూడ, కొందరు వైశ్వామిత్రులు (విశ్వామిత్ర సంతతి) దస్యులు అనే విషయం తెలుస్తోంది.

"యదింద్రాగ్నేయదుషు తుర్వశేషు యద్ద్రుహ్యూష్వనుషు పూరుషుస్థః" - ఋగ్వే 1-108-8.

ఈ ఋగ్వేద మంత్రాన్ని బట్టి, యదువులు, తుర్వశులు, ద్రుహ్యులు, అనువులు, పూరువులు కూడా ఉన్నట్లును, వీరందరూ అగ్న్యారాధకులై భారతులుగా పిలువబడినట్లు, వీరివలననే భారత దేశమని పేరు వచ్చినట్లు, వేదమే ప్రమాణము!

ఓ నదులారా! మదీయులైన భరతులు మిమ్ముదాటి పోగలరు - ఋగ్వేదంలోని 3-33-11,12 మంత్రాలలో పై అర్థం ఉంది. ఇది విశ్వామిత్రుడు పలికినది. ఆయన మంత్రద్రష్టలలో ఒకరు, ఋక్‌సంహితను దర్శించిన మహర్షులు 403 ఉన్నారు. ప్రపంచంలో మొట్టమొదట అవిర్భవించిన గ్రంథ రత్నం ఈ ఋగ్వేదమే - ఇందలి, తొలి మంత్రం - "అగ్ని మీడే పురోహితం" ... అగ్ని సూక్తంతో వెలువడిన ఈ మంత్రాలు మొదట, తెలివాహ ప్రాంతంలో నాటి యజ్ఞభూములలో ఋషులు కనుగొన్నారు. అందుకే ఈ ప్రాంతం అంధపథంగా పిలువబడి ఉంటుంది. అందుకే విశ్వామిత్రుడు తన పుత్రులలో కొందరిని "ఆంధ్రులు" (హవిర్దాతలు) కండని పలికి ఉండవచ్చు. విజ్ఞానమును ప్రసాదించు వేదములు - తెలివికి గనులు వెలసిన నేల తెలుగునేలయని, అవి తెలిసిన వారుగ తెలుగులని నాటి నుండే పేరువచ్చి యుండవచ్చును. రాజరాజుకు "తెలింగ కులకాలన్" - అను బిరుదు కూడ ఉంది. తెలివాగు ప్రాంతీయులే తెల్లాగు - లై తెలుగులయ్యారు! అన్నారు కొందరు!

తెల్ జ్ఞానం - (మూల ద్రావిడ పదం తెల్-తెలుగు, (గ(న్)గని) తెల్‌కు - తెలుగుగా మారిఉండవచ్చు. (కు=భూమి) తెలివైన విజ్ఞానాన్ని ప్రసాదించిన భూమియే - తెలుగు నేల, తొల్త వేదాలు వినబడిన భూమి తెలుగు భూమి, భరద్వాజాది, ఋషులు యజ్ఞాలు చేస్తుంటే, ఋక్కులు వెలువడ్డాయని శ్రుతి. "తేన దేవా అయజన్త ... సాధ్యాఋషయశ్చయే ... తస్మాత్ యజ్ఞాత్ సర్వహుతః ... ఋచస్సామాని జజ్ఞిరే, ఛందాగ్ంసి జజ్ఞిరే తస్మాత్... అని యజుర్వేద మందలి పురుష సూక్తంలోని, 4 వ మంత్రం వలన స్పష్టమౌతోంది. భరద్వాజుడు-గోదావరీనదీ తీరమగు, ఆంధ్రలో నాడు ఉన్నారని శ్రుతులే ప్రమాణం!

సుప్రీమ్‌కోర్టు జస్టిస్ శ్రీ యన్.వి. రమణ వంటి శతాధిక విద్యావేత్తలెందరో శ్రీవారినభినందించి, స్వచ్ఛభారతదేశంలో పలుచోట్ల సత్కరించారు.

ఈ భారతీనందనుని కృషికి గుర్తింపుగా ఎన్నో అవార్డులు వరించి తరించాయి. నాటి భారత ఎలక్షన్ కమీషనర్ శ్రీ.జి.వి.జి కృష్ణమూర్తిగారిచేతులమీదుగా న్యూఢిల్లీలో భారతఎక్సలెన్స్ అవార్డును, సువర్ణ పతకాన్ని అందుకొన్నారు. శ్రీ విశ్వయోగివిశ్వంజీ మహారాజ్ విద్యావాచస్పతి బిరుదాన్నొసంగి సత్కరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారము నందించింది. ఆంధ్రప్రదేశ్ స్టేట్ జేసీస్ వారు "ఓవైపి" అవార్డుతో ఘనసన్మానం చేసారు. డి.ఐ.జిలు మకుట ధారణసమ్మానంచేసారు. 2005లో ఉన్నతోన్నతాధికారులు, విద్యావేత్తలు, మిత్రులు, గురువులు, సచ్ఛాత్రులుగల నిండుపేరోలగమున శ్రీవారికి సువర్ణగండపెండేర సత్కారం గావించారు. శ్రీనన్నయ భట్టాచారక పీఠం సన్మానించింది. సింహకంకణ, నవరత్నాభిషేకాదులు 2006లో శ్రీవారిని వరించాయి. 2007న లలితపద విన్యాసచక్రవర్తి బిరుదు ప్రదానం చేసారు. 11-9-2007న, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ప్రతిభాపురస్కారం లభించింది. 2008లో "మనం" ప్రతిభా పురస్కారం, 2009లో అద్దంకి సృజన సాహితీపురస్కారం, 2010లో సాహితీమిత్ర మండలిపురస్కారం వరించాయి. 2011లో మధురసాహిత్య భారతి పురస్కారం, ఒంగోలు నందు వరించి, మురిపించింది. 2012లో తిరుపతి - నాల్గవ ప్రపంచ తెలుగు మహా సభలలో ప్రధానవేదికపై పద్యకవి పురస్కారం. నెల్లూరులో 1.9.2013లో తిక్కన అవార్డు, హైద్రాబాద్ రవీంద్రభారతిలో 2013లో "నది" ప్రబంధ పురస్కారం, 2014లో ధన్వంతరీ ఉగాది పురస్కారం, శ్రీవారిని వరించాయి. నదిచే ఉత్తమస్థాయిలో ప్రప్రథమ బహుమతి పొందిన 'ముత్యాలశాల' వచన కావ్యపురస్కారం, విజయవాడలో7.9.2014న లభించింది. అంతేకాదు, శ్రీ అవ్వావేంకట అప్పారావు సాహితీ అవార్డు కూడ లభించింది. 9.11.2014న ఘంటసాల నేషనల్ ఆర్ట్స్ ఆకాడమి విశిష్ట పురస్కారం చేపట్టినది. సర్ సి.వి.రామన్ ఆర్ట్స్ అకాడమీ ఈ భారతభారతీ సేవకుని, సేవలను గుర్తించి హైద్రాబాద్ నగరంలోని బాలభవన్‌లో 1-3-2015న ఈ ప్రచారకుని శ్రీమన్మథ ఉగాది పురస్కారం, వరింప, భారతభారతీ సార్వభౌమ బిరుదాన్నొసంగి సువర్ణ సింహ కంకణం తొడిగి, ఘనంగా సత్కారం గావించారు. 8.4.2016, మైకేబుల్ అధినేత విశ్వసేన్‌చే శ్రీదుర్ముఖి ఉగాది పురస్కారాదులు శ్రీ కృష్ణ సేవా సంస్థాన్ పీఠాస్థాన ఆచార్య పదవి వరింప, శ్రీ చాంముండేశ్వరి అనుగ్రహపీఠం వారి విద్యావిభూషణ బిరుదు వరింప (2017), నడయాడు పుంభావ సరస్వతిగ కొనియాడబడుతున్న శ్రీవారి సువర్ణసరస్వతికి వశ్యగా నేజేయు స్వర్ణాక్షరాభిషేకమిది. తెలుగు భాషాభివృద్ధికి, భారతీయ హైందవ సంస్కృతికి, జాతీయ సమైక్యతకు, విశ్వశాంతికి అహర్నిశలు కృషిచేయు శ్రీవారు, సహస్రాధిక రచనలు వ్రాసినా, వేవేల ప్రసంగాలు చేసినా, "అల్పమతిని నేనెంత, సంకల్పమెంత? అని, సాహిత్యసింధువులో ఓ బిందువును మాత్రమే గ్రోలినట్లు, వినమ్రపూర్వకంగా చెప్తుంటారు. శ్రీవారు, విజ్ఞానానికే కాదు వినయవిధేయతలకు హిందూ ధర్మాచరణకూ ప్రతిరూపం. శ్రీవారి సాహిత్యం, విశ్వశాంతికి విశ్వమానవాభ్యుదయానికి ప్రతీక, అమరావతి రాజధానిగాగల ఆంధ్రత్వానికి స్వచ్ఛ భారతీయ సంస్కృతికి, ఇహపరాలకు పతాక!!

నీర క్షీర వివేక న్యాయమున నీ గ్రంథమునందలి దోష సందోహమును పరిత్యజించి, గుణలేశమును గ్రహించి మమ్ములనను గ్రహింపుమని పండిత పరమహంసలను, పఠితలను, భక్తాళిని వేడుకొనుచు, ప్రణిపాతములనర్పింతుము. **వందే భారతమాతరం. జైహింద్!**

గీ|| స్వర్ణ సాహిత్య గిరియె శ్రీవారు భువిని, నామ మాత్రంబు దెల్పితినా పతి కృతి.
ప్రాత పైచీర చెఱగున బడుగు వనిత, హేమ శైలంబు చిదిమి ఊాలెన్నిముడుచు.

- శ్రీవారిశ్రీచరణసేవలో... శ్రీమతి ఆకొండి అమరజ్యోతిర్విశ్వనాథసతి.

ఆంధ్రప్రభ-27-10-2007

బహుముఖీన ప్రతిభా 'జ్యోతి'



భారతీయ సంస్కృతిని విశ్వభారతి సంస్థద్వారా ప్రచురణ ప్రచారాలు చేపట్టి సర్వ మానవాళికి అందజేస్తున్న శ్రీరత్నం శ్రీమతి డా॥ ఆకొండి అమరజ్యోతి.



- గాదంశెట్టి శేఖర్‌బాబు

సాంస్కృతిక విలువల వ్యాప్తికి కృషి చేస్తున్న అమరజ్యోతి



త్రివర్ణములకు (ధర్మాది) విహితమైనది - అని సూర్యని. 4-154 పుట అందే, మొదటి మూడు వర్ణములలోని వాడు - త్రైవర్ణికుడని చెప్పబడినది.

ఆరక / ఆర్య పదాలు పుట్టింది - ఆంధ్రలోనే - నని, పరిశీలనలో తెలుస్తుంది - అర్ - మూల ద్రావిడ (తెలుగు) రూపం. అర్ - ఆర్-వ్యవసాయం చేయుటని మాక్సు ముల్లర్ చెప్పి నట్లు, రామాయణ విశేషాలు వ్రాసిన సురవరం ప్రతాపరెడ్డిగారు 228 పేజిలో వివరించారు.

అర్ - ఈ మూలద్రావిడ పదానికి, 'క' జేరితే అరక - వ్యవసాయ సాధనం, అర్ - అరి పుర్‌గాను ఊరుగా మూల ద్రావిడ పదాలుగా మారాయి. "బళ్ళారి" వంటివి, అమలాపురం పేరూరు వంటివి చాలా వున్నాయి. ఇవన్నీ తెలుగు భాష ప్రాచీనతను నిర్ణయించేవే!

అర్-ఆర్ - ఆరకులు / ఆర్య ఆర్యకులు - ఈ మూల తెలుగు (ద్రావిడ) పదాలే సంస్కృతభాషలో స్థిరపడ్డాయి. ఇలాంటి తెలుగు పదాలు, వేల సంఖ్యలో మిగిలిన చాలా భాషల్లో కలిసి, స్వస్వ రూపాలు తెలియకుండా పోయాయి. అందుకే ఆర్య శబ్దానికి మూల తెలుగు పదం మన అరక.

వేలాది సంవత్సరాల క్రితం ఉన్న సుమేరు నాగరికత, మన తెలుగువారిదేనని ఇపుడిపుడే వెలుగులోకి వస్తోంది. సు + మేడి / సు + మేర / మేరు = ప్రదేశం, మేడి = వ్యవసాయపు పనిముట్టు. 'మే' మూల తెలుగు పదం. ఎన్నో అర్థాల్లో ఉంది. **అమ్మభాష తెలుగు** అంచలంచలుగా కొన్ని వేల సంవత్సరాల నుండి విస్తరించింది. సుమేరుదేవతలగు - అంకి, ఎంకి, ఎల్లి సుక్కలు మన తెలుగువారి గ్రామ దేవతలే, అంకమ్మ, ఎంకమ్మ, ఎల్లమ్మ, సుక్కమ్మలగాను, వారల అమ్మతల్లిదేవతలు, మావుళ్ళమ్మ తల్లి, పెద్దమ్మతల్లి, నూకాలమ్మతల్లి, వల్లూరమ్మతల్లి అనే పేర్లతో నేటికీ పౌనఃపున్యంగా విరాజిల్లుతున్నారు. మన 'పుర్' అనే మూల తెలుగు పదాన్ని, సంస్కృతీకరించి పురంగా మార్చి, ఊరుపేర్లను వాటితో బాటు సంస్కృతంలోకి మార్చి గుంటూరును గుర్తపురిగాను, వేటపాలెంను మృగయాపురిగాను, గుడ్లూరును నేత్రపూరిగాను పలికే అలవాటు, ఋగ్వేదకాలంతోటే పుట్టిందన్నమాట. నాటి వైదిక సంస్కృత, లౌకిక సంస్కృత భాషల్ని పరిశీలిస్తే,నాటి, మనమూల తెలుగు (ద్రావిడ) పదాలు వేలాది సంఖ్యలో లభిస్తాయి. గ్రంధాలేకాదు, నాటి నదుల పేర్లు, ఊర్లుపేర్లు, వ్యక్తుల పేర్లు, గోత్రాలు, పనిముట్ల పేర్లు ఇంకా గుట్టలు కొండలు, వాగులు, ఎన్నో మన పాత తెలుగు భాషా సంస్కృతులకు ప్రతీకలే, భాషా ప్రాచీనతకు జనవ్యవహారమే గీటురాయి!

మధ్వాచార్యులవారి పూర్వీకులు, నడిమింటివారు. వారు, మన తెలుగు వారే! కాని, వారింటి పేరును, సంస్కృతీకరించి, "మధ్యగేహా" గా మార్చేసారు. అదే స్థిరపడింది. ఈ నాటి వేంకటేశ్వరుడు, మన "ఎంకి" - "బాల"యే. నేడింకా "బాలా"జీగా పిలుస్తున్నాం! ఏడు కొండల ఎంకన్న (వెంకన్న) గా పిలుస్తున్నాం! బ్రహ్మమొక్కటే అనే భావాన్ని ప్రకటిస్తున్నాం! ఇదంతా ద్రవిణమే! ఆర్యుడైన చాణక్యుడు - ఆంధ్రద్రావిడుడే ! ఆంధ్ర ద్రామిళుని కొడుకే కంసుడు!

ఇంతకీ, ఋగ్వేదంలో ద్రవిణులని చెప్పబడేవారాంధ్రులేనని, వారే ఆర్యులుగా పిలువబడుతున్నా

సామవేదం స్పష్టం చేసాయి! ఆర్షేయ ధనమగు (ద్రవిణం) మంత్ర రాశిని పొంది, యజ్ఞాది కర్మలు చేసి సంపదలు పొందువారే ద్రావిణులు/ద్రవిణులు. ఈ ద్రవిణులకు - అశీస్సులు కూడ శ్రుతి, పల్కింది. ద్రవిణమంటే ధనం, బలం, సొమ్ము బంగారం, శరీరబలం, పరాక్రమం - అని, సూర్య. నిఘంటువు 4-383 పుట. వాంచ, కోరిక అని కూడ వాచస్పత్యం తెలిపింది. ఇవన్నీ కలవారే ద్రవిడులు (ద్రవిణ), ద్రవిణారాధకులు ద్రవిణులు, వారి సంతతే ద్రావిడ సంతతి.

మూల తెలుగులో 'డ' స్థానంలో "ణ" కూడ వాడేవారు. క్రీ.శ. 9 వ శతాబ్దిలోని అద్దంకి పణ్ణరంగని శాసనంలో "డ" బదులు "ణ" ఉన్నది. ఇప్పటికి కూడ పండితులు కొందరు వాడిని, అనటానికి "వాణ్ణి" అనే, వాడుతున్నారు. ఎవణ్ణి? వీణ్ణి? ఇలాంటివి ఋగ్వేద మంత్ర కాలానికే, మూల తెలుగు (ద్రావిడ) లో గల "ద్రవిడ" శబ్దంలోని "డ" "ణ" గా వినబడటంలో వింతలేదు. భాషా శాస్త్రజ్ఞులు అంగీకరించిన విషయమే. నాటికే ద్రావిడులు ధనవంతులుగాను, బలవంతులుగాను, ఉండి ధర్మంతో కూడిన అర్ధకామాలపై కోరిక కల్గిన "త్రైవర్ణిక" త్వంలో ఉన్నారనేది సుస్పష్టము.

అగ్న్యారాధకులై యజ్ఞభూమి (ద్రవిణ) కల్గిన ద్రావిడుల ప్రధానవృత్తి వ్యవసాయమగుటచే వీరలనే ఆర్యకులుగా పిలిచేవారు. వారే ఆర్యులు, వీరు అరకల సహాయంతో (దున్నుటకై ఎడ్లను కట్టి సిద్ధంచేసిన నాగలి) వ్యవసాయం చేసి అన్నాన్ని (అంధస్సు/అంధ) సంపాదించేవారు. అరకాడు, కర్షకుడు, సేద్యగాడు - అను అర్థాల్లో వాడే - ఆర్యకుడు / ఆర్య శబ్దాలుగ సంస్కృతీకరించి, ఆర్యులే ఈశ్వరపుత్రులని (నిరుక్తం 6-26), పూజ్యులైన విద్వాంసులని, కర్మానుష్ఠాన పరులని (విజానీహ్యార్యాన్-ఋగ్వే. 1-51-8 జ్యోతిశ్చక్రథు రార్యాయ - ఋగ్వే 1-117-121), శ్రుతులు వినబడుతున్నాయి.   ఏ ద్రావిణులైతే ఆర్యులుగా పిలువబడిరో, వారు (ఆర్యులు/ద్రావిణులు) ఉత్తమజాతి వారని ఋగ్వేదమే - "ప్రార్యంవర్ణమావత్" - (3-34-9) అని తెల్పింది. ఈ ఆర్యులు సాయణ భాష్యంలో - "ఆర్యం త్రైవర్ణిక వర్ణమ్" అని చెప్పబడిరి. ఇందలి త్రైవర్ణిక - అనే శబ్దాన్ని, సూక్షపరిశీలనచేస్తే - ఆ ఆర్యులు, ఆంధ్ర జాతీయులనే అభిప్రాయం కలుగుతోంది. మూల తెలుగు (ద్రావిడ) భాష మాట్లాడు ద్రావిణులే ఆర్యులై విస్తరించారు.

క్రీ.శ. 150 - గ్రీకు దేశపు భూగోళ శాస్త్రజ్ఞుడు- "టాలమి", ఆంధ్రదేశాన్ని త్రిలింగ దేశమన్నాడు. (ట్రిలింగాన్ - అని వర్ణించాడు).

త్రిలింగాధిపో దేవః- (క్రీ.శ. 10 వ శతాబ్దిలోని రాజశేఖరుని విద్ధసాలభంజిక) అని, పేర్కొనటం జరిగింది. ఇంకా చాలా మంది పలికారు. త్రిలింగ - "తెలుగు" అన్నారు. త్రిలింగ దేశస్థులే త్రైలింగులు, ఇందలి నామంలో ముందరి ఏకాక్షరమైన త్రై నిగ్రహించి', వర్ణి, జేరిస్తే భాషకు/జాతికి సంబంధించిన, 'వర్ణ' కు - చాతుర్వ ర్ణ్యాదులగు తెలుంగు లందఱూ ఆర్య జాతికి చెందిన వారనే తెలుస్తోంది. ఇట 'వర్ణమ్' భాష మాట్లాడేవారు, అంటే తెలుగు భాష మాట్లాడే (మూలద్రావిడ) నాటి ఆంధ్రులందరూ ఆర్యులని, వారంతా తెలుగునేల తల్లి బిడ్డలేనని తెలుస్తోంది. (వర్ణి = భాషకు/జాతికి సంబంధించిన) వర్ణమ్ = భాష/అక్షరాలు) త్రైవర్ణికం =


గుండ్లకమ్మ
సోమవారం 27, మార్చి 2006
అమర సాహితీ విశ్వనాథుడు
'ఆకొండి'

'శ్రీవారి సాహిత్యం'
గ్రంథావిష్కరణ

ఆంధ్రజ్యోతి - 21-2-2013
మధురమైనది మన మాతృభాష: డాక్టర్ ఆకొండి

తెలుగులోనే మాట్లాడండి: డాక్టర్ ఆకొండి
ఈనాడు - 21-2-2013

బ్రహ్మశ్రీ వేదమూర్తులైన ఆకొండి వారి వంశవృక్షం

★ బ్రహ్మశ్రీ వేదమూర్తులైన ఆకొండి వేంకటసోమయాజులు-సోమిదేవమ్మ, 17వశతాబ్ది.

ఆత్రేయార్చనానస శ్యావాశ్వ త్రయార్షేయ ప్రవరాన్విత ఆత్రేయస గోత్రోద్భవులు

ఆశ్వలాయన సూత్రులు, ఋగ్వేదులు, కాట్రేనికోనసీమవాసులు.



★ సూరప్పయాజులు - సూరమ్మ

★ వేంకప్పయాజులు - సోమిదేవి / సోమమ్మ

★ శంకరప్పయాజులు - పేరమ్మ



శ్రుత్యవధాని, సుప్రసిద్ధ గీర్వాణాంధ్ర పండితులు, వేంకటేశ్వర శతకాది గ్రంథ కర్తలు,

★ వేంకటావధానులు / వేంకటశాస్త్రి - భాస్కరమ్మ / బాచమ్మ

★ 1. శంకరశాస్త్రి-మహాలక్ష్మి 2. నరసింహశాస్త్రి-సూరమ్మ 3. ప్రకాశశాస్త్రి-కామేశ్వరి

1. లో.. 1. వ్యాసమూర్తి-వేంకమ్మ 2. వేంకటశాస్త్రి-సీతమ్మ 3. సూరమ్మ-కాశన్న

4. బాచమ్మ- సీతయ్య 5. సుబ్బన్న-రామలక్ష్మి 6. సింహాద్రి-అచ్యుతాంబ

7. ★ **సూర్యనారాయణ మూర్తి** జననం : 26.1.1919-28.7.2015 నిజ ఆషాడ శు.ద్వాదశి - సావిత్రి 1920-28.6.2009 ఆషాఢశుద్ధ సప్తమి.దుడ్డు బ్రహ్మయ్యశాస్త్రి-పర్వత వర్ధనమ్మలసప్తమ పుత్రిక,సమనస

7. లో.. 1. వేంకటసూర్యనారాయణమూర్తిశ్రీమతిసూర్యకాంతం,(ఆణివెళ్ళజోగయ్యశాస్త్రిపుత్రి)పుత్రఃరవి.

2. శ్రీమతి పర్వతవర్ధనమ్మ తాతపూడి సుబ్బారావు, వశిష్ఠ మైత్రావరుణ కౌండిన్య, వశిష్ఠస

3. శ్రీమతి వ్యాసమ్మ పెద్దింటి మహదేవుడు, భార్గవ జామదగ్ని ఆపవన ఔరస చ్యవన, శ్రీవత్సస 4.

★ డా. విశ్వనాథం, డా. శ్రీమతి అమరజ్యోతి(శ్రీమతిరామలక్ష్మి/అమ్మలు,జడ్జి మంథా శ్రీధరరావుల పుత్రి, సభాపతి పౌత్రి, వేంకన్న పంతుల ప్రపౌత్రి, కర్రి సూర్యనారాయణ మూర్తిదౌహిత్రి, శ్రీమతిమనోరంజని, శ్రీమంథా శ్రీనివాసరావు,శ్రీమతిఅనూరాధల అక్క)

★ ప్రథమపుత్రుడు శివకుమార్ శ్రీమతికనకలక్ష్మి, కాకరపర్తి సత్యనారాయణమూర్తి పుత్రి. ★ ద్వితీయ పుత్రుడు డా. ఆచార్య శ్రీకాంత్ శ్రీమతి కీర్తిప్రియ, పొన్నపల్లి రవిశంకర్‌పుత్రి.

★ శ్రీఅవ్యయ్, అనఘ :శ్రీకాంత్ కీర్తిప్రియలసంతానం, శ్రీమతి అమరజ్యోతిర్విశ్వనాథుల మనుమలు

5. శ్రీమతి సూర్యకాంతం పురాణపండ చలపతిరావు,ఆంగీరస బార్హస్పత్యభారద్వాజ,భారద్వాజస

6. శంకరశాస్త్రి శ్రీమతి సావిత్రి, (తాతపూడి సుబ్బారావు పుత్రి) పుత్రి అరుణ భార్గవి

7. శ్రీకృష్ణమూర్తి, వర్ణి... ఆత్రేయస గోత్రోద్భవుడు,

8. శ్రీమతి వరలక్ష్మి సన్నిధి సత్తిబాబు, శ్రీవత్సస గోత్రం. పుత్రి:ప్రసన్న, పుత్రః రాజగోపాల్

9. డా. శ్రీరామచంద్రమూర్తి శ్రీమతి గీతాలక్ష్మి, (ప్రయాగ ప్రకాశరావుపుత్రి),పుత్రఃసూరజ్.

శ్లో॥ మైత్రేయీ, జానకీ, భైమీ, సావిత్రీ, భారతీ, సతీ ।
అమరజ్యోతిరాకొండి నందనీయా నిరంతరమ్ ॥

శ్లో॥ ఆకొండి విశ్వనాథాయ, బ్రహ్మణ్యాయ మహాత్మనే ।
నారాయణ తనూజాయ, జ్యోతిర్నాథాయ మంగళమ్ ॥

i *శతమానం భవతి శతాయుః పురుష శ్శతేంద్రియ ఆయుష్యే వేంద్రియే ప్రతితిష్ఠతి.*

"ద్రావిడ" భాష పుట్టిల్లు తెలుగు నేల !

దర్శనాచార్య డా॥ ఆకొండి విశ్వనాథం, అంజయ్యరోడ్, ఒంగోలు - 523 002, 9848621314

ప్రపంచ భాషా కుటుంబాల్లో ప్రఖ్యాతి చెందిన పెద్ద భాషా కుటుంబం - "ద్రావిడ" భాషా కుటుంబం. ఇది వందలాది భాషలకు తల్లివంటిది. 5 వేల సంవత్సరాల క్రితం వరకు, భరత వర్షంలో గల చాలా మంది ప్రజలు మాట్లాడిన భాష ఈ మూలద్రావిడ భాషయేనని భాషాశాస్త్రజ్ఞులన్నారు. మూలద్రావిడభాష, మూల తెలుగు భాషయేనని, ఆధునిక భాషా శాస్త్రజ్ఞులు విశ్లేషిస్తున్నారు. మూల తెలుగు (ద్రవిడ) భాష పుట్టింది, తెలుగు నేలపైనన్నది, నిరుక్తాన్ని బట్టి స్పష్టమౌతోంది. ద్రవిడులుగా పిలువబడిన వేదభూమి, అగ్న్యారాధకులైన ద్రావిడుల యజ్ఞభూమి, వేదాలు వెలుగుచూసిన పుణ్యభూమి, ప్రపంచానికి అర్ష సంస్కృతిని, నాగరితకను, దేవతారాధన విధానాలను, పంచిపెట్టినట్టి కర్మభూమి, షోడశసంస్కారాలను వివరించి ఇహపరసౌఖ్యదాయకమైన విజ్ఞాన సంపదనందజేసిన ధర్మభూమి, ద్రవిడులను ఆర్యులుగా మలచి పిలచిన ఆంధ్రభూమి - ఈ తెలుగుభూమి, అంతే కాదు, వీటన్నింటికి మూలకారణమైన ద్రావిడ భాషా సంస్కృతుల పుట్టిల్లు - తెలుగునేల!

ద్రవిడ, ద్రావిడ శబ్దాల పుట్టుక -

ఋగ్వేదావతరణతోటే వైదికభాష, లిపులు రూపుదిద్దుకొన్నట్లు -

"చతుష్కవర్షా యువతిః సుపేశాఘృత ప్రతీకావయవావివస్తే,

తస్యాంసువర్ణా వృషణాని నిషేద తుర్యత్ర దేవాదధిరే భాగధేయమ్ ॥

అను ఋగ్వేద మంత్రం వలన తెలుస్తోంది - ఋగ్వేదం 10 మం-114 సూ, 3 ఋక్కు.

నామ, అఖ్యాత, ఉపసర్గ, నిపాతలతో పాటు దీప్యమాన వర్ణ, అవయవాలను గురించి పేర్కొనబడినట్లు ఈ ఋక్కువల్ల స్పష్టమౌతోంది.

వేదకాలంనుంచి, లిపి ఉందని, అది గ్రంథ రూపాన్ని పొందిందని, దాన్ని భద్రం చేశారని తెలుస్తోంది ఆవేద గ్రంథాల్ని రాక్షసుడెత్తుకుపోతే, వాణ్ణి చంపి, ఆ గ్రంథాలు తెచ్చి బ్రహ్మకిచ్చినట్లు కథ కూడ ఉంది. వేద గ్రంథాలు లేకుంటే, ఎత్తుకుపోయింది బ్రహ్మను కాదుగదా! కనుక నాటి నుండి లిపి ఉంది, భాషా సంస్కృతులున్నాయి. ఋగ్వేదాన్ని అధ్యయనం చేస్తే, నాడున్న సంస్కృతి, నాగరికత ఎంతో ఉన్నతమైన స్థితిలో ఉన్నాయి - అని తెలుస్తుంది. ఆ నాటికే ద్రవిడులున్నారని - ఋగ్వేదం వల్ల స్పష్టమౌతోంది. ద్రవిణులని - (ద్రవిడ) వేదంలో ఉన్నది. "ద్రవిణోదా",- శ్రుతి (ద్రవ్ + ఇల = ద్రవిల) దవ్ - ఇల దవిల/ద్రవ్ + ఇల ద్రవిల ద్రవిడ-"ద్రవిణ" గా వేదం పేర్కొంది- ద్రవిణ - అంటే రససారమైన భూమి, అంటే యజ్ఞభూమి. దీనికి అధినేత అగ్ని, అగ్న్యారాధన చేస్తే సమస్తమూ లభిస్తాయి. కనుక అగ్నియేధనమని శ్రీసూక్తం. "అగ్నిర్ధనం" సంపదలు యజ్ఞాధీనములు. యజ్ఞమును ప్రవర్తింపజేసి అర్షేయధనము నొసంగు వారే ద్రవిడులు (ద్రవిణులు) వారే దివ్య పార్థివ సంపదలిస్తారని శ్రుతి,".... యేన ద్రవిణమశ్నవా మాఽభ్యార్షేయం...." ఋక్ 9.97-51., సామవేదం 2-778. "ద్రవిణం త్వమేవ" అని ఆర్యోక్తి! " ఆర్షేయం ద్రవిణం"-అన్న విషయాన్ని ఋగ్వేదం,

అగ్న్యారాధకులైన వారే ఆంధ్రులు. వీరే భారతులని పిలువబడినట్లుగా " అగ్నిర్భారతః"– ఋగ్వేదం 4–25–4 అనే శ్రుతి వల్ల తెలుస్తోంది! తెలుగు నేల పై కృష్ణ మృగం సంచరించేదని– అది యజ్ఞభూమియని స్మృతి రహస్యం! పైగా దక్షప్రజాపతి యజ్ఞంచేసిన ద్రాక్షారామం ప్రత్యక్ష సాక్షి! ఇప్పటికీ కోనసీమలో వ్యాఘ్రేశ్వరం మున్నగు చోట్ల యజ్ఞాలు జరుగుతూనే ఉన్నాయి! ఘన పాఠీలు, వేదవేదాంగ శాస్త్రాలు కంఠపాఠంచేసి, వేదార్థాలు చెప్పే పండితులు కృష్ణా గోదావరీ పరీవాహక ప్రాంతాల్లో ఇప్పటికీ ఉన్నారు. సృష్టి కర్త బ్రహ్మ గుడి–బ్రహ్మసంవేద్యంలో ఉంది. అదే తెలుగువారి గొప్పతనం.

బ్రహ్మ ఇచ్చిన వేదాలను సుస్వరంగా పలికే పండితులు మన తెలుగు నేల పై, వేదుల, ద్వివేదుల, చతుర్వేదుల, సామవేదుల వారుగ సార్ధక నామాలతో విరాజిల్లుతున్నారు.

వేదాలు వెలసిన యజ్ఞభూమి, ప్రపంచానికే ఆర్ష సంస్కృతిని విస్తరింపజేసిన ద్రావిడ భాషామతల్లి వెలసిన తెలుగుగడ్డ తొలి మానవునికి జన్మనిచ్చిన తెలుగు ముత్తైదువ, ప్రాచీనతను పొందిన తమిళ భాషకే పరిపుష్టి నొసంగి తిరుప్పావై వంటి పారాయణ గ్రంథాల్లోని ప్రతిపాశురమకుటంలోను ఏల్, ఓర్ అను తెలుగు పదాల నందించి. "ఏలోరెమ్బావాయ్" – అని శ్రుతి కలిపి, ఈ కర్మ భూమికే "భారత" దేశమని పేరు నొసంగి, ఋగ్వేదకాలానికే వెలుగు చూసిన తెలుగు భాష, మన సంస్కృతీ సంప్రదాయాలను ప్రపంచానికే పంచిపెట్టి, "విశ్వభాషలందు వెలుగు తెలుగు" గ ప్రాచీనతమమై ప్రాచీన భాషగ గుర్తింపు పొంది ప్రకాశించుట అనుపమాన ప్రసాదము! ఋగ్వేదకాలానికున్నంత ప్రాచీనతను సంతరించుకొన్నది మన తెలుగు భాష! జై తెలుగు భాష! జైజై తెలుగు భాష!! వందే భారతమాతరం! జై హింద్!!

*****

Bharatadesm.. It's Significance

-Darsanacharya DR. AKONDI VISWANADHAM, Rtd. Professor
M.A.Telugu,M.A. Hindi, Ph.D. Telugu M.U.,M.A. Darsanas, M.A. Samskrit, Ph.D.Samskrit A.U., Bhasha Praveena, Samskrit Vyakarana Kovida, Samskrit Tarka Kovida, P.O.L. Alamkaras., P.G. Diplomas etc.,
Anjaiah Raod, Ongole-523 002, Prakasam Dist, Andhra Pradesh, Bharat

Srirvai Vaaco ఉ gragum Sriyameevaasimin dadhaati - శ్రీర్వైవాచో ఉగ్రగ్ం శ్రియమేవాస్మిన్ దధాతి" Tandyabraahmana 6-9-12 Saahisrih amrutaa sataam - "సాహిశ్రీః అమృతాసతాం" Taittiriya Brahmanam. 1-1-10-3, 5-2-1-26. These srutis have enunciated the Rig, Yajur and sama veda approved mantra as "Sri" This triology love is also the supreme knowledge and hence our country is known as 'Veda Bharati' and so all the denizens are 'Bharatis' and the territory is 'Bharatvarsha' so much so we begin and end with 'Sri' as it is deemed auspicious.

'Veda' is also known by so many other names like. Srih, Vedah, Sruti, Trayi, Ida, Saraswati, Bharati, vaak, Chandah, Amnayah, svadhyayah, Bharati, seems to be the more popular name Bharati- Tai. Bra. 2.6.17.6, 'Ida Saraswati Bharatimahim ' – Tai. Bra. 2.6.7.1, This region called Bharati, where echoed this Veda is the place inhabited by the people called ' Bharati ' and hence may be known as 'Bharatadesa'. There are other reasons also. If the Puranas are probed they may reveal that since this country is ruled by Bharata, the son of Dushyanta. Bharata the progeny of Rushabha, and Bharata manuvu it is known as 'Bharata Varsha' and the people are known as 'Bharati Praja'. My endeavour is to establish how this country has got its name. I owe a deep debt of gratitude to the thousands of books on the subject and to what extent, I have succeeded in presenting my case / argument in support of the title 'Bharatavarsha' it is for the knowledgeable to judge.

'Bharatavarsha' is considered the most suitable land for performing all the rituals sanctioned by our Vadas. This forms part of the famous . Jambudvipa. 'Vedabharati' is acclaimed as the 'Bharatavarsha' of all the lokas (worlds) our motherland is the best as proclaimed in our scriptures. "Prajapatervibhannama lokastasmig stva dadhami" ప్రజాపతేర్విభాన్నామ లోకస్తస్మిగ్గ్స్త్వాదధామి"–

Tai. Samhita – Darsapoornamasa prakarana 1-5-5

"Though all the worlds are created by Brahma our mother earth is unique because it is 'Karmabhoomi' which is conducive for the attainment of salvation Sruti జ్యోతిష్టోమేన స్వర్గకామో యజేత"

'Jyotistomena Swarga Kamoyajeta' – Sruti

According to this even if one has performed 'Jyothistoma yajna' and attained swarga, after the 'Punya' has exhausted he has to be born

in this. 'Karma Bhoomi' and acquire 'Bhakti' and knowledge through that ultimately to attain salvation.

'Ksheene Punye martyaloke visanti' –"క్షీణేపుణ్యే మర్త్యలోకే విశన్తి" and

'Nachapunaravartate' –"నచపునరావర్తతే"

These and others establish the foregoing truth. As there are fourteen worlds. Above, mother-earth is 'Satyaloka' and Patalaloka, is underneath, and in between is our world. This is described in the Matsyapurana.

"Panchasatakoti vistaram yojananam dharatalam
Tacha saptasamudraischa saptadivipaih samavurtam
Jambu plaksha ssakmalischakusah kraunchastupanchamah
Saaka puskaranamanau, dvigunaih parivestitau" – Manusmruthi

This planet earth is 50 crore leagues wide and comprises seven islands (1.Jambu, 2. Plaksha, 3. Salmali, 4. Kusa, 5. Krauncha, 6. Saka, and 7. Puskara) and seven oceans. About Jambu island it is said in the 'Matsyapurana' that it has been existing from time immemorial.

"Saptavarsham pravakshayami jambudivipam yadhavidham
Vistaram mandalam yacha yojanaissannibodhata" -Mastyapurana

This is described as 'Navavarsha' in Bhaagavatam also.

Bhaarata 2. Kimpursha 3. Hari 4. Ilavruta 5. Ramyaka 6. Hairanyaka 7. Kuru 8. Bhadrasva 9. Ketumala during the ritual of 'Kalasaradhana' also it is uttered.

'Kukshovtu Sagarah sarve saptadvipa Vasundharaa-'

"Further saying 'Jambudevipe, Bharatvarshe, Bharatakhande' is also in vogue. In 'Mahasamkalpa' the whole universe is recalled.

What is 'Bhaaratavarsha' :-

"Teshu haimavatam varsham Bharatam nama visrutam" 'Matsyapurana'

In the 112th chapter of 'Matsyapurana' it is clearly stated that 'Haimavata Varsha 'is' Bhaaratavarsha :

'Dakshinam Mahimahyasya samudrasyapi chottaram,
Varsham tat bhaaratam naama yatremaah bharatah prajaah'
దక్షిణం మహిమాహ్యస్య సముద్రస్యాపి చోత్తరం,
వర్షం తత్ భారతంనామ యత్రేమాః భారతాః ప్రజాః

While announcing 'Bharanattu praajanaam vainanu bhaarata muchyate' it is also affirmed, 'nirukta vachanacchaiva Varsham tat Bhaaratam smrutam'. Those reside in Bharatavarsham are Bharatiyas and the higher worlds are attained through their acts. Also this Bharatavarsham is a composition of nine differences.

"తేన దేవా అజయన్త ... సాధ్యాఋషయశ్చమే ... తస్మాత్ యజ్ఞాత్ సర్వహుతః ... ఋచస్సామాని జజ్ఞిరే! ఛందాగ్ంసి జజ్ఞిరే తస్మాత్ – అని యజుర్వేదమందలి పురుషసూక్తంలోని 4వ మంత్రం తెలియజేస్తోంది.!

అగ్నికై అరణి మథనం చేసి, స్థాలీపాకంచే హోమములు చేసింది అంధకులేనన్నది శ్రుతియే ప్రతిపాదిస్తోంది! "అంధక" శబ్దాన్ని విశ్వామిత్రుడు పలికిందే! ఆంధ్రకులు వసించిన ప్రాంతం–" ఆంధ్రక్షా కృష్ణా గోదావర్యోర్మధ్యే విద్యమానోదేశః – కనుక, తెలుగునేలన్నమాట! కర్ణపర్వంలో కూడ ఆంధ్రకులనే ఉంది! ఆంధ్రులు వసించే, కు = నేల (క) అని భావం కావచ్చు! వేదాలను వెలుగులోకి తెచ్చిన యజ్ఞభూమియని వైదికార్థం!

పరిశీలిస్తే "సుమేరులు" కూడ తెలుగు వారే! సుమేరు – అనే పదంలోనిమే/మేర్ మూల తెలుగు పదం! మేలు –శ్రేష్టమైన అనే అర్థంలోగాని, లేదా మేర – ప్రదేశం / చోటు, ధర్మం, న్యాయం, మర్యాద తెలిసిన వారనే అర్థంలో సుమేర శబ్దం వచ్చి ఉంటుంది ! మేర్ = నాగలి కర్ర, నేడు "మేడి" అంటున్నాం! దున్నే వారు/బాగా భూమిని మేడించువారు. కనుకనే సుమేరులని మన తెలుగువారిని అనేవారు. ఎందుకంటే వీరు, వ్యవసాయం బాగా చేసేవారు. అరకలున్న రోజులవి. దున్నుటకై ఎడ్లను కట్టి సిద్ధం చేసిన నాగలిని – 'అరక' అనేవారు. అరకాడు = కర్షకుడు. ఇది కూడ 'కర్' – అనే మూల తెలుగు పదం నుండే వచ్చింది.

అర్ > ఆర్ = వ్యవసాయంచేయుటయని మాక్సముల్లర్ చెప్పాడు. అర్ < కొంత ప్రాంతాన్ని,' కర్ < దున్నే గట్టి కర్ర. కర్ > కఱ్ఱు.

అరక వల్ల లభించేవి ఆరికెలు, ఆరళ్ళు – ఇవిధాన్య విశేషాలు. ఈ అర్–అనే మూల తెలుగు (ద్రావిడ) పదానికి – ఆర్యుడు, స్వామి, యజమానుడనే అర్థాల్లో ఆర్యుడని, ఆర్య! – అని సంబోధించుకొన్నారు. ఆర్యులే ఈశ్వర పుత్రులని నిరుక్తం. 6–26. అరకల సహాయంతో అన్నాన్ని (అంధస్సు/అంధ) సంపాదించేవారు అరకాడులు (కర్షకులు) ఆంధ్రులు. ఈ అరకాడు తెలుగు పదం సంస్కృతీకరింపబడి ఆర్యక/ఆర్య శబ్దాలుగా ఋగ్వేదంలో చెప్పబడింది. "విజానీహ్యార్యాన్ – ఋగ్వే 1–51–8. జ్యోతిశ్చక్రధురార్యాయ – ఋగ్వే. 1–117–21. అరక సహాయంతో దున్ని అంధస్సును పండించేవారే ఆంధ్రులు వీరే ఆర్యకులు/ఆర్యులుగా పిలువబడిన తెలుగు ద్రావిడులు వారు. వీరే దక్షిణాదిన పంచ ద్రావిడులుగా పిలువబడి, కాలక్రమంలో ఆయా ప్రాంతాల్లో స్థిరపడ్డారు. వీరిలో కొందరు ఉత్తర భారతదేశం చేరి, ఆర్యులమని చెప్పుకొని కొంతమేర స్థిరనివాసాలు ఏర్పరచుకొని దానినే ఆర్యావర్తం అని చెప్పటం జరిగి ఉండవచ్చు. వారిలో కొందరు వివిధ దేశాలు చేరి, మూల తెలుగు (ద్రవిడ) సంస్కృతిని, భాషను ప్రచారం చేశారు. పూజనీయులగు ఆర్యులమని తెల్పుకొన్న మూల ద్రావిడులగు తెలుగువారే వ్యాప్తి చేసిన సంస్కృతి, ఆర్య సంస్కృతిగా ప్రసిద్ధిచెందిందని సూక్ష్మ పరిశీలన వలన తెలుస్తోంది!

విశ్వవ్యాప్తమైన ఈ ఆర్యులు, సుమేరియన్లు, మూలద్రావిడ సంస్కృతికి చెందిన తెలుగువారే!

ద్రవిల/ద్రవిడ – అనే పదం ఉండి ఉంటుంది. ఇప్పటికీ వాడిని అనడానికి వాణ్ణి, వీడిని అనడానికి– వీణ్ణి, ఎవడిని అనడానికి ఎవణ్ణి? అన్నట్లే – ద్రవిడ పదం ద్రవిణగా పలుకబడి ఉంటుంది! దాన్ని వారు స్వీకరించి, యజ్ఞయాగాలు చేసేవారు కనుక ఆ అర్థాన్నే చెప్పి ఉంటారు. మంత్ర విదులగు ఋత్విజులచే కర్ర కర్ర రాపాడింపబడి (మధింపబడి) అభివ్యక్తం చేయబడిన అగ్ని (ద్రవిణ) ఋషి పుత్రుడని తైత్తిరీయ సంహితకు (1–3–7–2) సాయణభాష్యం! దీన్నే నిరుక్తం స్పష్టంచేసింది!

"అగ్నిం ద్రావిణోదసమాహేతి, ఋత్విజోఽత్ర ద్రవిణో దసఉచ్యన్తే" – యాస్కమహర్షి నిరుక్తం 8–2. మూల ద్రావిడ పదం – దవ్/ద్రవ్! దీనికి "ఇల" (పచ్చనిపైరు) – అనే మూల తెలుగు పదం (ద్రవిడ పదం) జేరిస్తే ద్రవ్+ఇల = ద్రవిల, దవ్ – అనే మూల తెలుగు పదానికి 'ఇల' – జేరిస్తే "దవిల" – అవుతుంది. దవ్/ద్రవ్ – ద్రవ్యలుగా మారి ఉంటాయి! ద్రవిల/దవిడ. ల/డలకు అభేదం కదా! ద్రవిల అంటే రసవంతమైన భూమి/ రసవంతమైన(తెలుగు గడ్డ) భూమిగ చేయువారు ద్రవిలులు. వీరే ద్రావిడులు/ద్రవిడులు. (ల/డలకభేదము)

దవ = వనం, ఆడవి, చిచ్చు, ఈ "దవ్" (దవ) – యజ్ఞాగ్ని అనే అర్థంలో వాడి, దవ + ఇల = దవిల – యజ్ఞం చేసే భూమి కలవారు! యజ్ఞాలు చేసేవారు. హవిర్దాతలగు వీరే ద్రావిడులుగా/అంధకులుగా పరిగణింపబడినట్లు, ఆనాటి శ్రుతులను బట్టి తెలుస్తోంది! ఋగ్వేదకాలం నాటి ద్రావిణులే తర్వాత వారి వ్రాతలలో ద్రావిడులుగా పూర్వరూపంతోనే చెప్పబడి ఉంటారు. వీరే ఆంధ్రులు వీరి భాష మూల తెలుగు అంటే ప్రాచీన తెలుగు భాష!

క్రీ.పూ 3000 సంవత్సరాల నాటి, పాత ఇల మైట్ భాషగల శాసన ఫలకాలు ఇరాన్‌లో దొరికాయి! నాటి ఇలమ్ భాషలో గల – ఇల – పదం మనపాత తెలుగు పదమే! అంటే 5 వేల సంవత్సరాల క్రితమే పరిపుష్టిచెందిన మన పాత తెలుగు పదాలు ప్రపంచంలోని ఎన్నో చోట్లకు వలస వెళ్ళాయి! భాషతో పాటు మన తెలుగు సంస్కృతి కూడ వెళ్ళింది!

వెరల్, మే, మున్, మెక్, ముర్ వంటి మన మూల తెలుగు పదాలెన్నో వెలుగు చూస్తున్నాయి! ఇలా ఇరాన్ భాషలోనే కాదు, సుమేరియన్ భాషలో కూడ ఉన్నమూల పదాలు మన పాత తెలుగు భాషలోని పదాలే!

నిజానికి, ప్రపంచంలో చాలా చోట్ల నేడు నివసించే వారు, మన పూర్వీకులైన తెలుగు వారే ! వారి భాషా సంస్కృతులు, మొదట మన తెలుగు నేల నుండే వెళ్ళాయి ! తెలుగు నేలలో పుట్టిన తెలుగు వారే, మన తెలుగు భాషా సంస్కృతులను మొదట దక్షిణ భారత దేశమంతా వ్యాపింప జేసి, తర్వాత ఉత్తర భారతదేశానికి కొందరు వెళ్ళి ఆర్యులుగా పిలవబడుతూ, ఆర్య సంస్కృతిగా వికసింప జేసి, ప్రపంచ దేశాలకు వలస వెళ్ళిందనటంలో ఏ మాత్రం సందేహం లేదు! ఇది ఏనాటికైనా అంగీకరించాల్సిన సత్యం!

ద్రావిణులు యజ్ఞాలు చేస్తూంటేనే కాకతాళీయంగా ఋక్కులు వెలువడ్డాయనేది శ్రుతుల వలననే తెలుస్తోంది! వేదాలను వెలుగులోనికి తెచ్చిన వారు, ఆంధ్రులగు తెలుగు వారే (ద్రావిణులే/ద్రావిడులే)!

"Bharatasyasya varshasya nava bhedannibhodhata
Indradvipah, Kaseruscha tamraparno gabhastiman
Nagadvivastadha saumyo gandharva stvadha varunah"

"Uttaram yat samudrasya himadreshchaiva dakshinam Varsham tat Bharatam nama nava sahasra vistrutam"-Agnipuranam

The place where the divine deer (krishna mriga) loitered and the place where 'Yagnas' and other rituals are performed is 'Bharatkhanda' as enunciated by 'sruti and smriti'

'Krishna sarairyavairdharbhaih… samruddhau dharmadeshah syat'

Krishnasarastu charati mrugo yatrasvabhavatah
Sanjneyo yagniyo desah... Manusmruti

Though 'Salaavruki, -may mean 'wolf' according to "సంవాదాత్ ప్రామాణ్యం" -'Samvadatpramanyam, it must be taken as 'divine deer' (krishna mruga). 'Bharatkanda' is suitable for all sorts of rituals as per the commentators. They themselves have ordained that 'Yaagasalas' have to be constructed at the appointed places.

It is also said that this is not only a 'Karmabhumi', 'Punyabhoomi' and place of salvation, but it is also here the 'vedas' are heard by the 'Maharshis' 'Yagnas' are performed here and tenets of law are preached. This land is hailed by the whole world. So it behoves every citizen of this country to know the greatness of this land as well as how this land acquired that name.

Bharata, son of Rushabha – Bharatavarsha :-

The ancient name of 'Bharatavarsha' was 'Ajanabhamu'. As this land was ruled by Bharata, son of Rushabha, this land has got the name 'Bharata' as enunciated by 'Bhagavata' -Purvagadhalahari - 14,317 pp

The son of Agnidhra was Naabhi. He ruled this Bhaaratavarsha. His wife was Sudevi (Meruvu). Nabhi did penance for progeny. srihari appeared before him and Srihari was himself born as Naabhi's son Rushabha. As the story goes, Indra being jealous, created drought, but Rushabha reversed it and there were rains making the land yield good crops.

Jayanti was Rushabha's wife. The couple had 100 sons, the eldest being Bharata. As this land was ruled by Bharata it came to be known as Bharatavarsha. His brothers were Kusavarthudu, Ilavarthudu, Brahmavarthudu, Aryavarthudu, Malayaketuvu, Bhadrasenudu etc., Their lands were named after them – Bhagavatham – Purvagadhalahari –71 page.

'Adha Bhagavan Rushabhadeva … Aatmajaanaam aatma samaanaanaam satam Janayaa maasa! tesham khalu maha yogi Bharato

jyestah sresta guna asit, Yee nedam varsham Bhaarata miti yata arabya vyapa disamti. -Bhagavatam 5-3-8,9,10

Rushabhaat Bharato jagne virah putra sataagrajah,
Sobhishichyadha Rushabha putram pravrajya masthitah
-Vayu Puraanam. 33-51,52,

"Himahvam.... tat Bhaaratam varsham. Budhah
-Visnu puraanam. 2.1.27-32

MANUVU. "BHARATA" :-

Bharatavarsha. It is due to the rule of Bharata the land is known as 'Bhaaratvarsha' and the inhabitants as 'Bharati's.

'Varsham yadbharatam nama yatrema Bharati praja
Bharatacha prajanaam vai manurbharata uchyate
Nirukta vachanachaiva varsham tatbharatam smrutam -
Vayu puranam – 47-76, Matsya 113-5

This land has got its name from its ruler Bharata manuvu. The son of Vivasvanta (sun) is Vaivasvata and his mother is Sangjna.

This Vaivasvata is known as the seventh Manuvu later on.

The present age is Kaliyuga of 'Vaivasvata manvantara'

<u>Bharata, the son of Dushyanta :-</u>

Again according to 'Bhaarata' and 'Bhaagavata' this land came to be known as 'Bharatavarsha' because of the rule of Bharata, the son of Dushyanta.

As the story goes Dushyanta married Sakuntala in 'Gandharva' style and kept her in Kanva's hermitage promising to return and take her. But he didn't come back. Then Kanva sent Sakuntala and Bharata to Dushyanta's court where the king denied the parentage whereat 'Akasavani' declared to the king that Bharata was his legitimate son and so he should take his son's responsibility (Bharinchu). Hence sarvadamana, son of Sakuntala came to be known as Bharata (Bharinchabadeduvadu). Being afraid of the wrath of people Dushyanta retracted his lie and accepted Bharata as his son and Sakuntala as his wife. He got Bharata married to Sunanda and anointed him emperor. As he became subsequently the dispenser of the country (Bharam mosevadu), this land came to be known as Bharatavarsha and the people Bharatis.

'Bharataat Bhaarati Kirtih yenedam Bharatam Kulam
Apare yecha purve vai bhaarata iti visrutah'-Bharatam : 1-74-134

'Chakravarti tato jagne dushyantatsamitim jayah
Sakuntalayam Bharato yasya namnatu Bhaaratah'-Matsya purana 49-11

It is stated in "Amarakosam'' -"Lokoyam Bharatamvarsham"

"ద్విపదా చతుష్పదాక్షరేణ ..." అంటూ ఋగ్వేదంలో 1-164-24, మంత్రంలోను భాష విషయం తెలుస్తోంది! ఋగ్వేదంలో అనేక రకాల ఛందస్సులున్నాయి! ఋగ్వేద దేవతలైన అగ్ని ఇంద్రుడు, వరుణుడు మొ॥వారున్నారు. ఋగ్వేదకాలం నాటికి సమాజం ఎంతగానో పరిపుష్టి చెందినట్లు మంత్రార్థాలు వెల్లడిస్తున్నాయి.

అందరికీ ఆరాధ్యుడు – అగ్ని దేవుడని, ఆతడు స్తుత్యుడని – "అగ్నిః పూర్వేభిః ఋషిభిరీడ్యో మాతనైరుత" – ఋగ్వేద 1-1-2 మంత్రార్థం ! అగ్ని స్తుతితోనే ఋగ్వేదంలోని తొలి మంత్రం ఉంది. ఇది మధుచ్ఛందో మహర్షి స్తుతి. "అగ్నిమీళే పురోహితం యజ్ఞస్య దేవమృత్విజం హోతారం రత్న ధాతమం" – రాజు అభీష్టాన్ని సంపాదించు పురోహితునిలా, యజ్ఞాన్ని ప్రకాశింప జేసేవాడు. దేవతల యాగాదులందు హోతపేరుతో ఋత్విజుడై నట్టియు, యాగఫల రూప రత్నాది ధనసందలను ప్రసాదించు అగ్ని దేవుని స్తుతిస్తున్నాను–అని పై మంత్రానికి అర్థం! అలాంటి అగ్ని, పూర్వమహర్షులచే స్తుత్యుడు, మనకును స్తుత్యుడని ఆ ఋగ్వేదంలోనే – "అగ్నిః పూర్వేభిః ఋషిభిః ఈడ్యోమాతనైరుత ..." అని ఉంది! ఋగ్వేదంలోని 1-141లోని 2,9 మంత్రాలు దావాగ్నిని స్తుతించాయి. ఇలా ఋగ్వేదంలో చాల భాగం అగ్నిస్తుతులే ఉన్నాయి! ఇవన్నీ పరిశీలిస్తే, అగ్ని యే వారందరికీ ఆరాధనీయుడని, ఆనాటి సంస్కృతి నేటికీ ప్రపంచ వ్యాప్తంగా ఉంది. పూర్వీకులందరూ అగ్నిని ఆరాధించిన వారలే! అగ్ని–సాక్షిగా, జగద్రక్షకుడుగా, సర్వభక్షకుడుగా ఉన్నాడనేది సత్యం! అగ్ని మనలో జఠరాగ్నిగా, దవలో దావాగ్నిగా, సముద్రంలో బడబాగ్నిగా ఉన్నాడు!

అగ్నియే గృహపతియని ఋగ్వేదంలో 7-15, 8-49 మంత్రాలు జాతవేదుడని (ఋక్ 6-15) ఆతడే గృహసౌఖ్యం, ఆయుర్దాయం, సంపదలు ఇచ్చేవాడని ఋగ్వేదం వర్ణించింది! అందుకే అగ్నిని ఆరాధించి యజ్ఞ యాగాదిక్రతువులు చేశారు. నేటికీ, సుస్వరంగా తెలుగు నేల పై యజ్ఞాలు చేస్తున్నారు. ఋగ్వేదకాలం నాటికే అగ్నిని ఆరాధించేవారు ద్రావిణులుగా పిలువబడినట్లు ఋగ్వేదమంత్రాలు స్పష్టం చేస్తున్నాయి! ఋత్విజులకు అగ్ని పుత్ర స్థానీయుడని, అందుకే వీరిని ద్రావిణులు అన్నారు. ద్రవిణ–మంటే అగ్ని. హవిస్సును ఇచ్చేవాడు అగ్ని – అని కూడ ఉంది! హవిర్దాత ద్రావిణుడే! "ద్రవిణ"మని హవిస్సునకు పేరు. హవిస్సు – అన్నమే! దీన్ని "అంధ్ర" అని మూల తెలుగు భాషలో అంటారు. దీన్నే సంస్కృతం చేసి అంధస్సు – అన్నారు. హవిర్దాతలగు ఆంధ్రులు కండు, అని విశ్వామిత్రుని దీవెన! కొందరు వైశ్యామిత్రులు దస్యులు కూడ అయ్యారు! ఇది ఋగ్వేద కాలం నాటి విషయమని ఐతరేయ బ్రాహ్మణాన్ని బట్టి స్పష్టమౌతోంది! నిజానికిది విశ్వామిత్రుని శాపం కాదు, ఋషి వాక్కు! అన్నాన్ని వృద్ధి పొందింపుడని ఆ మహర్షి దీవెన ఇందున్నది! యజ్ఞయాగాది క్రతువులు చేసేలా కొంత మంది పుత్రుల్ని తీర్చిదిద్దిన వాడా మహర్షి!... ఏతే ఆంధ్రాః... ఇత్యుదన్త్యా బహవోభవన్తి! వైశ్వామిత్రాదస్యూనాం భూయిష్ఠాః –" అని ఐతరేయ బ్రాహ్మణంలోని శు నశ్శేఫవృత్తాంతంలో ఉంది! ఇది ఋగ్వేందలోనిది!

ఈ ఐతిహ్యాన్ని బట్టి, నాటికే ఆంధ్రులు, ఆంధ్ర భాషా సాహిత్యాలు ఉన్నట్లు తెలుస్తోంది! ఋగ్వేద కాలానికే ఉన్న మూల తెలుగు (ద్రావిడ) భాషాలోని చాలా పదాలు సంస్కృతీకరింపబడినట్లు నాటి వైదిక లౌకిక భాషల వల్ల తెలుస్తోంది! మూలతెలుగులో

నాటి హరప్ప/అరప్ప – అయ్యప్పకావచ్చునేమో? అయ్య, అప్పప్రాచీన తెలుగు పదాలే! అద్దవో కుందేలు – అనే సాహిత్యం జానపదానికి సంబంధించింది! ఇది ప్రాచీన తెలుగు పదం. !

పణ్ణరంగని శాసన ప్రబంధం – మనచంపుకావ్యానికి చక్కని ఉదాహరణ, నిజానికి మన 187 శిలాశాసనాలు మహా ప్రబంధాలే! పణ్ణరంగని శిలాశాసనం గద్యపద్యాత్మకమైంది. తరువోజతోతరలి వచ్చిన తెలుగు శాసన ప్రబంధం! అల్పాక్షరాలలో అనల్పార్థ రచనకీ శాసనమే ఓ చక్కని ఉదాహరణ! మరో సాహిత్య విశేషమేమంటే ఈ తరువోజు పుట్టుకలోనే నాలుగు ద్విపదల నందించింది! ఇలా తొమ్మిదవ శతాబ్దిలోనే మన తెలుగు సాహిత్యంలో ఏనాటి నుండో ఉన్నతరువోజ, ద్విపదలు–అడ్డంకి/అద్దంకిలో దర్శన మిచ్చాయి! అంటే పద్యాలు ప్రజల నాల్కల పై ఆనాడు నాట్యాలుచే సాయన్న సంగతి తెలుస్తోంది! అదేశతాబ్దిలో కందుకూరు శాసనంలో సీసపద్యం, దాని చివర ఆటవెలది తెలుగు సాహిత్యగగనంలో తారాచంద్రుల్లా నిలచాయి! తర్వాత పల్లవుల సాతలూరు శాసనంలో చంపకం గుబాళించింది. అందే అది తెలుగు సరస్వతి కొప్పులో తురిమింది కనుకనే ప్రాచీనతను సంతరించుకొని విరిసింది.

క్రీ.శ. 930లో వేయించిన యుద్ధమల్లుని బెజవాడ పద్యగద్యోభయ శాసనంలో 5 మధ్యాక్కరలు కనువిందై వీనులవిందు చేసాయి! ఈ చంపూకావ్యం ఆంధ్ర భాషామతల్లి శిరోభూషణం! జయంతి వారు ఎంతో కృషి చేసి, శా.శ. 770 నుండి శా.శ. 1527 వరకు గల తెలుగులోని పద్యశాసనాలు పరిశోధించి మనకందజేసారు. 10వ శతాబ్దం నాటి గంగాధర శాసనంలో అందాలు చిందే కందాలు, మూడు ముచ్చటగా చిందులు త్రొక్కాయి! తెలుగు సాహిత్యంలో ఇలా ఎన్నో ప్రబంధాలు శాసనరూపంలో శా.శ. 5 వ శతాబ్ది నుండే లభిస్తున్నాయి! ఈ రీతిగా పరిశోధిస్తే, తెలుగు భాషా సాహిత్యాల ప్రాచీనత స్పష్టమౌతోంది! సుమారు రెండు వేల సంవత్సరాల నుండి తెలుగులో నున్న సాహిత్యం ఎంతో ప్రాచీనతను సంతరించుకొంది!

మరి, తెలుగు భాష వేద కాలంలోనే వెలుగు చూసింది – అని నిరూపించటం ఎలా! అనే ప్రశ్న చాలా మంది మదిలో మెదలుతూ ఉంది!

వేదాలు అనంతములు–అని, వేదాలే చెపుతున్నాయి. లభించిన వేదాల్లో మొట్ట మొదటిది ఋగ్వేదం! – అని ఋగ్భాష్యావతారిక వల్ల తెలుస్తోంది! "సామ్నాంతు సర్వేషాం ఋగాశ్రితత్వం ప్రసిద్ధమ్" – సామసంహిత అంతా ఋగా శ్రితమే. ఋగ్వేద కాలం నాటికే దస్యులున్నారని, వీళ్ళు దేవతలకు ప్రత్యర్థులని, యజ్ఞ విఘాతకులని, దుర్మార్గులని – 7–104–18, 20 ఋక్కులు చెప్తున్నాయి! – ఆర్షవిజ్ఞాన సర్వస్వం 82 వ పేజి! ఋగ్వేదకాలం నాటికే అనేక రకాల వర్గాల వారున్నట్లు – ఋక్కులే చెప్తున్నాయి! యఘవులు, తుర్వశులు, ద్రుహ్యులు, అనువులు, పూరువులు, ఉన్నట్లుగా – ఋగ్వే 1–108–8–" యేదింద్రాగ్నీ యదుష, తుర్వశేష, యద్రుహ్యుష్వనుష పూరుషుస్థః, అని ఉంది! వీరు కాక, భోజులు, కుశికులు, మత్స్యులు, ఇంకా సప్తఋషుల గోత్రాల వారున్నారు. అక్షర వర్ణ శబ్దాలున్నాయని – "చతుష్షష్ఠి రక్ష అజాయన్త" – ఐ.బ్రా 15.

The whole world is Bharatavarsha. Bharavi says,-

'Varsham Sthanam viduh pragna imam lokancha Bharatam'

It may be universally acknowledged that Bharata, Bhaarata, Bhaarati are country names, personal names or common names and it is an accepted fact. If these are studied; 'Bharat' and 'Bharati's' must have received their names in that manner. Also, the name 'Bharata', must have been desired from one of the above three. In that case, the other two must not be taken as sources. So which is the genuine one ? Thus there are ever so many versions. If it is presumed, that the name has its origin in the name of Bharata, Dushyanta's son. Then how can the fact, that this name existed even before, be explained? Also this term 'Bharati' is as old as the Vedas wherein it reverberates.

From a study of the historical argument, it is evident that there are several tribes in the Aryans who claim that they are the authors of 'the Vedas' and among them, Bharatulu belonged to one sect and living on the banks of the river Saraswati worshipped their goddess Bharati and the terms 'Bharata' and 'Bharati' owe their origin to them. Even this argument is untenable according to the Vedic scholars, for the Vedas are unwritten and are the breath of Bhagavan.

The Agni worshipped by the Bharata clan is known as 'Bharata', and the power that protects them is Bharati – again all this is fictitious. If people worship a God, they may be known as Saivas, Vaishnavas, Sakteyas or Ganapatyas. Similarly those who follow the preachings of a prophet, they may be called Zains or Buddhists. In the same way those who accept the tenets of great men may be deemed Dvaitas, Advaitas or Visistaadvaitas. But people Gods and Goddesses or Prophets don't acquire their names from a race.

To say that Bharatas are purohits is not right. This meaning cannot be ascribed to Bharata and Bharati. Only those who perform 'Yagnas' are called Rutviks and they are also known as Bharatulu or Bhaaratulu.

"Atastam Bharata mimam Yajamana Muddhara
Devebhyo havirbharanaa dhyajamano Bharatah"

-Sayana Bhashyam

"Amamdistam Bhaaratarevadagnim" -Rigveda 3-23-2

"Bhibharti Phalamiti Bharoyagnastambharam tanvantiti Bharata rutvijah"

"Rutvik Kasmat? eranah! rugyasta bhavatiti sakapunih
Rutu Yaji bhavatitiva"-Niruktam 3-19

"Rutau yajati, rutum yajati, rutuprayaktova yajatiti rutvik'

The performers of Yajna and those who propitiate the Gods through rituals are famous as 'rutvijas' or 'Bharatas'

Rutvijas kindle fire by friction of twigs (aranas). So, much so 'Agni (Bharatudu) is related to the creators of agni (bharathudu) through friction of 'aranulu' as laid down by the literary commentators.

"Bharata rutvijah, tesham sambandhi Bharatah, rutvijam putrasthaniyah'- Sayana Bhashyam

It can be inferred from 'Rushinam Putrah' and 'Dravinodah' that 'agni' is in the status of a son to rutvijas.

'Rushinaamputrah mantrenothpadyamanatvaat'Saayana Bhashyam (Sata patha Brahmanam 3-4-1.25)

"Rushinam Mantranam rutvijam vaaputrah tairutpadi tatvaat" - Sa. Bha (Tai.sam.1-3-7-2)

"aarsheyam dravinam"-

According to the sruti those who acquire wordly possessions through performing Yajnas as also 'Dravinam' through mantra are known as 'dravinas'

"Yena dravina masnavamabhayarsheyam" -Ruk. 9.97.51, sama.2.778

'agni' is wealth' (agnirdhanam – Srisuktam)

'agnim dravinodasamaheti, rutvijotra dravinodasa utchyante -Nirukta 8-2.

'Dravina' means wealth, power, gold, physical strength, courage, according to ' Surya. Nighantu' 4-383. It also implies want or desire. Those who possess all these are 'dravinas' and their progeny are 'dravidas. They are 'Bharatulu'. As the Skanda purana explains they settled down in south India as 'Panchadravidas'.

'Saa vaa eshaa vaak tredha vihita, rucho yajunshi saamani, teanaagni stredha vihitah' - Satapadha Brahmana 10-5-12

As the 'vedic word, ruk, yajussamamantra', are the trilogy, 'agni' is also threefold being 'agni, vayu and surya', according to the sruti.

The presiding deity of word, Ida, Saraswathi - Bharati goddesses are word - oriented. These deities, being vedic inspired souls, in association with Vasu, Rudra and Aditya propitiate yagnas, as per the sruti.

'trisrodevih' __ Ruk. 2.3.8.

'Ida Saraswati, Bharati – Vajasaneyasruti 27-19, Tai. Sam. 4.1.8.

Those supra natural concepts which cannot be established either by emperical formulae or hypothetical assumptions can be easily explained by the Vedas, which are 'Bharati' Pratyakshenanu mityava yastupayona budhyate etam vidanti vedeena tasmad vedasya vedataa'

'Veda Yatiti vedah' That which gives knowledge is vedam, which endows divinity on man, and self realisation. It is extolled as 'Bharati' by srutis.

"Braahmeetu Bharati bhasha girvag vani Saraswati' - Amarakosam

చాలా పురాణాల్లో ఆంధ్ర ప్రసక్తి ఉంది. వాయు పురాణంలో – "దక్షిణాపథవాసినః... ఆంధ్రాః..." అని ఉంది. మరి భాగవతంలో ఆంధ్రుడనే రాజు పేరును బట్టి ఆంధ్రదేశమని పేరు వచ్చినట్లుంది.

... బలిస్సుతపసోఽభవత్ ... ఆంధ్ర సంజ్ఞికాః..." భాగ. ఆంధ్రరాజు, దశరథుడు సమకాలికులని విష్ణుపురాణంలో ఉంది అని కొందరన్నారు. జైనమతగ్రంథాల్లో ఆంధ్రుల విషయం ఉంది. అలాగే త్రిపిటకాల్లో కూడ తెలివాహనదీ తీరమందలి (గోదావరి) ఆంధ్రపురమే ఆంధ్రులరాజధానియని –" "Ibid" లో ఉంది.

ప్రాచీనకాలం నుండి, ఆంధ్రజాతి, సాహిత్యం కూడ ఉంది – అని చెప్పినంత మాత్రంచే లాభంలేదు. సాక్ష్యాధారాలుకూడా కావాలి. అందుకే శా.శ. 5 వ శతాబ్ది నుండి లభించిన రేనాటి చోళుల తెలుగు శాసనాలు, విశేషార్థాలతో వివరించి, ప్రబంధాలుగా చూపాలి! కవిత్రయ భారతరచనా కాలం వరకూ మనకు లభించిన తెలుగు శాసన ప్రబంధాలు 187 ఉన్నాయి. అవి కాక క్రీ.పూర్వం నుండి లభించిన పరికరాల పై గల తెలుగు లిపులు.

తెలుగు పదాలు తెలుగు లిపులున్న నాటి పాత్రలు కూడా చూపాలి. పాత్రోపరి లిఖిత తెలుగు పద ప్రబంధాలు కూడ మన తెలుగు భాష ప్రాచీనతకు సాక్ష్యాలే! తెలుగులో లభించిన గోదావరి వర్ణన గల ఇటుకలు కూడా మనకు సాక్ష్యాలే! నిజానికి గోదావరీ నదీ తీర ప్రాంతాల్లో పురావస్తుపరిశోధక శాఖ పరిశోధనలు గావిస్తే, తెలుగు భాష ప్రాచీనతను చాటు ఆధారలెన్నో లభిస్తాయి! అంతే కాదు, తొలి మానవుని పుట్టుక కూడ ఈ గోదావరీ నదీ తీర ప్రాంతమేనని, వారి భాష కూడ తెలుగు భాషయేనని, సాక్ష్యాధారాలతో ఋజువౌతుంది! ఈ నిజం బయటపడ్డానికి ఇంకా కొంత కాలం పడుతుంది. ఇలా ఎన్నో వేల సంవత్సరాల నుండి తెలుగుజాతి, తెలుగు భాష ఉన్నదన్న సత్యాన్ని గ్రహించాలి.

6 వ శతాబ్దం నాటి రేనాటి చోళులు వేయించిన తెలుగు శాసనాలు 37. అందలి శాసనాల్లోని సాహిత్యం తెలుగు వెలుగు జిలుగుల్ని ప్రసాదిస్తోంది.

కలమళ్ళ శాసనంలో (కీ.శ. 576) – ఎరికల్ముత్తు రాజు ధనంజయుడు రేనాడు ఏలుతున్న కాలంలో చిఋంబూరి (చిలమకూరు) రేవణకాలు పంపున చెన్నూరు రాజు కొంత భూమిని దానమిచ్చినట్లు ఈ శాసనంలో ఉంది. తర్వాత ఎఱ్ఱగుడిపాడు శాసనం –" స్వస్తి శ్రీ ఎరికల్ ముత్తురాజు... అంటూ లిఖింపబడినది. కలమళ్ళ శాసనం కూడ – స్వస్తి శ్రీతోనే ప్రారంభమై ఉంటుంది – ఇది చాల భాగం శిథిలంకాగా మిగిలింది.

ఈ శాసనాలు రెండింటిని పరిశీలిస్తే, మల్లినాథుడు చెప్పిన తెలుగు ప్రబంధ లక్షణాలు సరిపోతాయి. నాటి తెలుగు సంప్రదాయం, స్వస్తిశ్రీ – నేటి పెద్దతరం ప్రచురించే శుభలేఖల వరకూ ఉంది! ఎఱుక = జ్ఞానం, తెలియజేయటం. ఎరిక చెప్పటం – ఇలా ఎన్నో అర్థాలు ఉన్నాయి. ఇలా మన శాసనాలన్నీ తెలుగు సాహిత్యానికి పట్టుగొమ్మలైన ప్రబంధాలే!

క్రీ.శ. 848లో లభించిన అద్దంకి పణ్ణరంగని పద్యశాసనం (ణ–డ) తెలుగు భాషామతల్లికి కంఠాభరణం. అద్ద+ఎంకి = అద్దెంకి – అనే పదంలోనే ప్రాచీనంలో గల మన "ఎంకి" పదం ఉంది. ఆ ఎంకియే ఎంకన్న ! అడ్డ ఎంకి – అని కూడ కొందరన్నారు.

ఇటు, – ఆంధ్రజాః– దేశవాచకంగాను, ... "బర్బర కిరాతాంధ్ర ..." అను చోట ఆంధ్ర శబ్దం జాతివాచకంగాను ప్రయోగించారు... ఆంధ్రభాష యని భాషాపరంగా కూడ భరతుడు చెప్పటం జరిగింది. ఇలా విశ్లేషిస్తే క్రీ.పూర్వం నుండి తెలుగు భాష వ్యాప్తిలో ఉన్నట్లు స్పష్టమౌతోంది. అయితే శానస ప్రబంధాలు శా.శకం 5 వ శతాబ్ది నుండే ఇప్పటికి లభించాయి. ఇంతకు ముందున్న శాసనాల్లో గల మైదవోలు తామ్రశాసనంలో (క్రీ.శ. 240) ఆంధ్రదేశాన్ని అంధాపథంగాను నందివర్మ దానశాశనంలో (క్రీ.శ.340) ఆంధ్రమండలే – అని వర్ణించినట్లు కనబడుతోంది.! క్రీ.పూ రెండు వేల సంవత్సరాల నుండి తెలుగు వారు మాట్లాడే భాషా పదాలు కొన్నింటిని ఏర్చికూర్చి పర బ్రహ్మశాస్త్రి గారు ప్రకటించటం ముదావహం. చొల్లంగి, మున్నంగి, రేలంగి, పోరంగి, మొ॥ ఊర్లపేర్లు, నాగల, కాడి, ముంత, మూకుడు, నల్లకొండ, వెలిగొండ, ఎఱ్ఱగొండ, నల్లబెణ్ణ (కృష్ణ), తెల్లబెణ్ణ (తెలివాహ/గోదావరి) చెయ్యేరు, ముసేరు, కొల్లేరు మొదలగునవి.

గింజ, గుంజ, ఆళ్ళు, చోళ్ళు, గొడ్డు ఆవు, ఎద్దు, మేక, నాన్న, తల్లి, బిడ్డ, పోరి, వాగు, వంక, కోన, కాన, పులు (గడ్డి) ఏలు, ఓరు, పొద్దు, – ఇలా ఎన్నో తెలుగుపదాలు భాషలో ఉన్నాయంటే, తెలుగు భాషాసాహిత్యాలు ఉన్నట్లే! నాటి జానపద సాహిత్యం లభిస్తే తెలుగు సాహిత్యం నాడెంత బాగా ఉండేదో తెలిసేది! అయితే నాడు తెలుగు జానపద సాహిత్యం ఎంతో ఉండేదన్నట్లుగా గాథా సప్తశతి వల్ల తెలుస్తోంది! క్రీ.పూర్వం నాటి తంబయ్య శాసనంలో కూడ – తంబయ్యదానం – అనే తెలుగు పదం ఉంది. వేపూరు, ఓమ్గొడు వంటివి ఎన్నెన్నో తెలుగు పదాలు క్రీ.పూర్వం నాటికే ఉన్నాయని తెలుస్తోంది.

తెలుగు భాష ప్రాచీన కాలం నుండి ఉందనడానికి – ప్రాచీన కాలం నుండి మన ఆంధ్ర జాతి ఉన్నట్లుగా రామాయణ భారత భాగవతాది పురాణా లెన్నో చెపుతున్నాయి! అంటే ఆంధ్రభాష కూడ ఉందన్నమాట!

..."నదీం గోదావరీంచైవ సర్వమేవానుపశ్యత

తథైవ ఆంధ్రాంశ్చ ... వా.రామా.కి.కాం. 41–12 శ్లో (వాల్మీకం)

సీతాన్వేషణ సమయంలో సుగ్రీవుడు–వానరులను దక్షిణ దిశకు పంపించు సందర్భంలో ఆంధ్రులన్నాడు. గోదావరీ ప్రాంతాన్నీ కూడ చెప్పటం విశేషం. రామాయణ కథ త్రేతాయుగంలోనిది. రామసేతువు నిర్మించే, ఇప్పటికి 17 లక్షల 50 వేల సంవత్సరాల దాటిందని నాసా (అమెరికా అంతరిక్ష కేంద్రం) ఉపగ్రహచిత్రాలు నిరూపిస్తున్నాయి.

అప్పటికే ఆంధ్రజాతి, భాష ఉన్నట్లు తెలుస్తోంది. వ్యాసభారతంలో పలుచోట్ల ఆంధ్రుల ప్రసక్తి ఉంది. శ్రీకృష్ణునితో మల్లయుద్ధాలు చేసిన చాణూరుడు – ఆంధ్రుడని భాగవతం. భారతంలో గల సహదేవుని దిగ్విజయ సందర్భంలో... "ఆంధ్రాంస్తాలవనాంశ్చైవ ..." అని, కలియుగ ధర్మప్రచార సందర్భంలో ... "ఆంధ్రాః శకాః పుళిందాశ్చ ..." అని, పాండ్యవధ సందర్భంలో – "ఆంధ్రకకుంతలాన్ ..." అని, అర్జనుని దిగ్విజయ సందర్భంలో – "తత్రాపి... ఆంధ్రైః ..." అని, చెప్పబడింది. ఆంధ్రాశ్చబహవః – అని కూడ భారతంలో చెప్పబడింది. ఆంధ్రు లెక్కడుంటారో అనుకుంటారేమోనని, "ఆంధ్రకాః కృష్ణా గోదావర్యోర్మధ్యే విద్యమానో దేశః" – అని చెప్పారు.

These are the synonyms of Saraswati.

Vak the vedic word, that is the secret / implication of sruti.

"Vacha virupa nityoya" -ruk 8-75-6.

The presiding deity (vagdevi) of word is Bharati and she is the matron of 'rudras', friend of 'vasus', breath of 'adityas' and the source of nectar (amruta). As she worships Bhagavan with all words (vakku), Bharati is the path to salvation, according to sruti.!

"Mata rudranam, duhita vasunam, svasadityanam amrutasyanabhih - Rigveda: 8.101.15

By which the deity, is extolled that is ruk (stuti)

'ruchyate stuyate devatayayaasaa ruk'

The embodiment of supreme knowledge is 'Bharati' and she is the all inclusive sruti. He that is steeped in the lore of the vedas savours the nectar of this supreme bliss (brahmananda) and becomes the super being, according to 'Sruti' Bharati is the fountain of nectar. As such Bharati is the voice of the vedas (vaidika vani), the incarnation of super knowledge.

'Vagva aditih - Satapadha Brahmana : 6-5-2-20

It is this vedic culture that transforms human into divine and this land is 'Bhaarata' as 'Bharati' the essence of the sacred vedas reverberates here, since all the 'dharmas' as enunciated in the 'Bharati' are being performed, the residents of this land are known as ' Bhaaratiyulu' Lord Parameswara is 'Dharma' as people abide by it worshipping it is as the form of Siva (Parameswara) and as he embodies all the living beings.

'Sarva bhutanam dhaaranat dharmah ... dharmairaradhyata iti va dharmah - Sankara Bhashyam

In this manner, 'Bharati' manifests as the instrument of attaining progress and welfare oriented Dharma. Maharshi Badarayana divided ' Bharati' (the essence of all wisdom) into Rig, Yajur, Sama and Adharvana Vedas and being endowed with the hallowed name of Veda Vyasa hehanded over the eminent epic Maha Bharata, the Panchamaveda, embodying the great story of Bharatas. The land where Veda 'Bharati' blossomed and which was hallowed by the extolling of Maharshi's has come to be known as 'Bharatavarsha'. Moreover, it is also sacred as 'Bharata' and here many eminent saints / rishis born with divine spark have also praised this land as 'Bharati'.

"Saraswati namastubhyam, varade kamarupini",

Daivam manusha rupena'

In the above manner this 'Bharata' is praised. It is also believed that Bhagavan, being born as the son of Rushabha, attained the holy

name of 'Bharata' and rendered service to this great land. Similarly, Bharata, son of Dushyanta hallowed this land with 'yagas' and the like. Even Vai vasvatamanuvu having become renowned as 'Bharata', was regarded a great scholar of the Vedas. Owing to their services to this great land 'Bharati' , they all became known as Bharatis. Though all those who have taken birth on this land are Bharatulu still it is only they who have followed the path of Dharma are the real 'Bharatulu' Even in Bhagavadgita Arjuna is addressed as 'Bharata'.

Yadaa Yadaahi dharmasya glanirbhavati 'Bharata'!
Abhyuthana madharmasya tadatmanam srujamyaham

- Bhagavat Gita. 4-7

The 'ritvijas' (performers) that observe the vedic sanctioned cardinal rituals are also Bharatulu/Bharatulu as explained by Sayana Bhashyam. So much so those who follow the vedic tenets invoking Agni thereby pay homage to 'Bharati' are also Bharatulu and the land inhabited by them us 'Bharata'. It can be inferred from this that the terms Bharatulu and Bharatavarsha are as old as the Vedas.

'Uttistata! masvapta Agnimichadhavam Bharatah!'

- Taittiriyaranyakam 1-27-27

'O Bharatas! Awake from your slumber and invoke the lord. This is the clarion call of the Vedas and this is a divine commandment. This Veda Bharati is self generated/self born as it is not bound by any empirical phenomena. Vedabharati is nothing but the incarnation of Bhagavan.

"Asyamahatobhutasya nisvasita mevai tadyadrug vedo yajurvedah samavedo'...

As this is the sruti, 'Bharati' is the breath of Parameswara. This is eternal and deathless. Hence Vedas are timeless and boundless and endless. 'anantavai vedah' - sruti

